1 St Year Happy Work Anniversary.

షణ్ముఖ SHANMUKHAVELUGU

RNI : APTEL / 2023 / 89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక

Good for Health Best for Readers THE POWER OF PEN

సంపుటి : 2 సంచిక : 223 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ గురువారం 10 జూలై 2025 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 02 ISSUE : 223 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Thursday 10 July 2025 PAGES : 8 PRICE : 3/-


## ఏపీలో నేడు మెగా పేరెంట్ టీచర్ మీటింగ్



- ఒకేరోజు 2 కోట్ల మందితో రికార్డుకు సిద్ధం!
- నేడు రాష్ట్రవ్యాప్తంగా మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ 2.0
- ఒకేరోజు 2.28 కోట్ల మంది భాగస్వామ్యంతో రికార్డుకు సన్నాహాలు
- పుట్టపర్తిలో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ చేతుల మీదుగా ప్రారంభం
- మంత్రి లోకేష్ ఆలోచనతో ప్రభుత్వ బడుల్లో ఈ కార్యక్రమం
- తల్లిదండ్రులకు విద్యార్థుల ప్రోగ్రెస్ కార్డుల అందజేత
- పాఠశాలల పనితీరుపై అభిప్రాయాలు, సూచనల స్వీకరణ

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 06)**

ఆంధ్రప్రదేశ్‌లో విద్యా వ్యవస్థను బలోపేతం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం మరో భారీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. నేడు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని విద్యా సంస్థల్లో "మెగా పేరెంట్ టీచర్ -మిగతా 2లో

## 'రిటైర్మెంట్' తర్వాత.. అమిత్ షా ప్లాన్ ఇదేనా..?



**(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,జూలై 06)**

కేంద్ర హోం మంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రజా జీవనం నుంచి వైదొలిగిన అనంతరం భవిష్యత్ ప్రణాళికపై ఓ క్లారిటీ ఇచ్చారు. వేదాలు, ఉపనిషత్తులు చదవడంతోపాటు ప్రకృతి వ్యవసాయంపై దృష్టిపెడతానని చెప్పారు. గుజరాత్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల సహకార సంఘాల మహిళలతో మాట్లాడుతూ పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు."రిటైర్మెంట్ తర్వాత వేదాలు, ఉపనిషత్తులు చదవడంతోపాటు, ప్రకృతి వ్యవసాయానికే సమయాన్ని కేటాంచాలని నిర్ణయించుకున్నా. -మిగతా 2లో

## ప్రభుత్వ వైద్య సేవలపై ప్రజల్లో నమ్మకం పెరిగింది



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 06)**

ఏడాది కాలంలో ప్రభుత్వ వైద్య సేవలపై ప్రజల్లో నమ్మకం పెంచామని, ప్రజాభిప్రాయ సేకరణకు నిర్వహించే ఐవీఆర్ఎస్‌లో గతంతో పోలిస్తే చాలా మార్పు వచ్చిందని వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. తాడేపల్లిలోని సెకండరీ హెల్త్ సంచాలకుల కార్యాలయంలో మంగళవారం ప్రారంభమైన జిల్లా వైద్యసేవల సమన్వయ అధికారుల (డీసీహెచ్ఎస్) నాలుగు రోజుల శిక్షణ కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా -మిగతా 2లో

## ప్రధానమంత్రి నరేంద్రమోదీకి నమీబియా అత్యున్నత పురస్కారం

**అధ్యక్షురాలు నెతుంబో నంది-ద్వైత్వా**
**ఈ గౌరవం పొందిన తొలి భారత నేతగా మోదీ రికార్డు**
**2014 నుంచి మోదీకి ఇది 27వ అంతర్జాతీయ పురస్కారం**

**(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,జూలై 06)**

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన ఖాతాలో మరో అరుదైన అంతర్జాతీయ పురస్కారాన్ని చేర్చుకున్నారు. ఐదు దేశాల పర్యటనలో చివరిగా నమీబియాకు చేరుకున్న ఆయన, ఆ దేశ అత్యున్నత పౌర పురస్కారమైన 'ఆర్డర్ ఆఫ్ ది మోస్ట్ ఏన్షియంట్ వెల్‌విట్షియా మిరాబిలిస్'ను అందుకున్నారు.బుధవారం జరిగిన ఒక కార్యక్రమంలో నమీబియా అధ్యక్షురాలు నెతుంబో నంది-ద్వైత్వా ఈ గౌరవాన్ని ప్రధాని మోదీకి అందజేశారు. ఈ పురస్కారం పొందిన తొలి భారతీయ నేతగా ప్రధాని మోదీ నిలవడం గమనార్హం. 2014లో ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఆయన అందుకున్న 27వ అంతర్జాతీయ పురస్కారం ఇది.ప్రధానమంత్రి హోదాలో నరేంద్ర మోదీ నమీబియాలో పర్యటించడం ఇదే తొలిసారి. ఈ పర్యటన -మిగతా 2లో

## విజయవాడ లెనిన్ సెంటర్ పేరు మార్చాలి

### భాజపా ఏపీ అధ్యక్షుడు మాధవ్

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 06)**



భాజపా రాష్ట్ర అధ్యక్షుడిగా పీవీఎన్ మాధవ్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. విజయవాడలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన బాధ్యతలు స్వీకరించారు. ముందుగా తుమ్మలపల్లి కళాక్షేత్రం నుంచి భాజపా కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. లెనిన్‌సెంటర్‌లో విశ్వనాథ సత్యనారాయణ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. లెనిన్‌సెంటర్ పేరు మార్చి విశ్వనాథ సత్యనారాయణ పేరు పెట్టాలని -మిగతా 2లో

## మమ్మల్ని నొప్పించడానికే బ్రిక్స్

**(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,జూలై 06)**

అమెరికాను నొప్పించడానికే బ్రిక్స్ ఏర్పాటైందని, డాలరును దిగజార్చడానికీ అది ప్రయత్నిస్తోందని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ధ్వజమెత్తారు. బ్రిక్స్ కూటమిలోని దేశాలపై 10శాతం సుంకాలను విధిస్తామని హెచ్చరించారు. శ్వేతసౌధంలో మంగళవారం జరిగిన ఆరో క్యాబినెట్ సమావేశం సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. 'వారు ఆటలాడటానికి ప్రయత్నిస్తే నేనూ ఆడతా. ఎవరైనా బ్రిక్స్‌లో ఉంటే వారిపై 10శాతం సుంకాలు తప్పవు. అది అతి త్వరలోనే జరుగుతుంది. బ్రిక్స్ ఇప్పటికే చీలిపోయింది. ఒకరిద్దరు దానిని పట్టుకుని వేలాడుతున్నారు. నా ఉద్దేశంలో బ్రిక్స్‌తో పెద్ద ముప్పేమీ లేదు. కానీ వారు డాలరును ధ్వంసం చేయడానికి ప్రయత్నిస్తున్నారు. దీనివల్ల ఇంకో దేశం కరెన్సీని ప్రామాణికం చేయడానికి అవకాశం కలుగుతుంది. కానీ మేం దానిని కోల్పోవడానికి సిద్ధంగా లేం. -మిగతా 2లో



## డిసెంబర్ నాటికి అమరావతి క్వార్టర్స్‌లోకి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 06)**

ఈ డిసెంబర్ నాటికి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు రాజధాని అమరావతి క్వార్టర్స్‌లోనే ఉంటారని ఏపీ శాసనసభాపతి అయ్యన్నపాత్రుడు అన్నారు. అమరావతిలో నిర్మాణంలో ఉన్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ క్వార్టర్లను ఆయన బుధవారం పరిశీలించారు. అక్కడ జరుగుతున్న పనుల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన అసెంబ్లీలోని ఛాంబర్‌లో మీడియాతో ఇష్టాగోష్ఠిలో మాట్లాడుతూ.. నియోజకవర్గాల పునర్విభజనను దృష్టిలో పెట్టుకుని నివాస సముదాయాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. స్విమ్మింగ్ పూల్, ఆస్పత్రి, క్లబ్ హౌస్ ఉండేలా చూడాలని ఆదేశించారు. సోలార్, -మిగతా 2లో

## ప్రధాని మోదీకి నమీబియా అత్యున్నత పౌర పురస్కారం



**(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,జూలై 06)**

నమీబియా పర్యటనలో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ ఆ దేశ అత్యున్నత పౌర పురస్కారాన్ని అందుకున్నారు. 'ఆర్డర్ ఆఫ్ ది మోస్ట్ ఏన్షియంట్ వెల్‌విట్షియా మిరాబిలిస్' పురస్కారాన్ని నమీబియా అధ్యక్షురాలు నెతుంబో నంది-ద్వైత్వా బుధవారం ప్రధాని మోదీకి అందజేశారు. ఈ అవార్డు అందుకున్న తొలి భారతీయ నేత ఆయనే. 2014లో అధికారం చేపట్టినప్పటి నుంచి మోదీకి ఇది 27వ అంతర్జాతీయ పురస్కారం.ఐదు దేశాల పర్యటనలో భాగంగా చివరిదైన నమీబియాలో ప్రధాని మోదీ ప్రస్తుతం పర్యటిస్తున్నారు. ప్రధాని హోదాలో ఆ దేశాన్ని సందర్శిస్తుండటం ఇదే మొదటిసారి. ఇక్కడ పర్యటిస్తున్న మూడో భారత ప్రధాని కూడా ఆయనే. ఈ క్రమంలోనే నమీబియా అధ్యక్షురాలితో ద్వైపాక్షిక చర్చలు నిర్వహించారు. ఆరోగ్య సంరక్షణ, ఇంధనం తదితర రంగాల్లో సహకారాన్ని బలోపేతం చేసుకునేందుకు ఇరుదేశాలు నాలుగు ఒప్పందాలపై సంతకం చేశాయి.ఈ నెల 2 నుంచి ప్రధాని మోదీ ఐదు దేశాల పర్యటన ప్రారంభించిన విషయం తెలిసిందే. ఇప్పటికే ఘనా, ట్రినిడాడ్ అండ్ టొబాగో, అర్జెంటీనా, బ్రెజిల్ దేశాల్లో పర్యటించారు. ద్వైపాక్షిక భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు ఆయా దేశాల నేతలతో చర్చలు జరిపారు. బ్రెజిల్‌లోని రియో వేదికగా నిర్వహించిన బ్రిక్స్ సదస్సులో పాల్గొన్నారు. ప్రస్తుత పర్యటనలో అర్జెంటీనా మినహా మిగతా నాలుగు దేశాల అత్యున్నత పురస్కారాలను అందుకోవడం విశేషం.

## విద్యార్థుల భవితతో ఆడుకుని ఇప్పుడీ నాటకాలు ఎందుకు?

### జగన్‌పై మండిపడ్డ విద్య, ఐటీశాఖల మంత్రి లోకేశ్



**(షణ్ముఖ వెలుగు, అమరావతి, జూలై 06)**

ఆర్కిటెక్చర్, ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుని ఇప్పుడీ నాటకాలు ఎందుకని రాష్ట్ర విద్య, ఐటీశాఖల మంత్రి లోకేశ్ మాజీ సీఎం జగన్‌పై మండిపడ్డారు. 2020-21లో మొదటి బ్యాచ్ ప్రారంభించాక యూనివర్సిటీకి కనీసం సొంత బిల్డింగ్, ఫుల్ టైం ఫ్యాకల్టీ లేకుండా మూడేళ్లు నడిపించింది మీరు కదా అని మంగళవారం ఒక ప్రకటనలో ప్రశ్నించారు. 'కౌన్సిల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ అనుమతి లేకుండా మీరు చేసిన నిర్వాకంతో 2020-21, 2021-22, 2022-23 బ్యాచ్‌లకు సంబంధించిన విద్యార్థులు నష్టపోయారు. దీని ప్రభావం ఈ ఏడాదిపై కూడా పడింది. కౌన్సిల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ 2024 జులై 1, 2 తేదీల్లో యూనివర్సిటీని సందర్శించి కనీస సౌకర్యాలు కూడా లేవని 2024 జులై 26న నోటీసులు ఇవ్వగా...ఆగస్టు 7న ప్రభుత్వం వివరణ ఇచ్చింది. క్యాడర్ వైజ్ ఫ్యాకల్టీ లేదని 2020-21, 2021-22, 2022-23 బ్యాచ్‌లకు అనుమతులు ఇచ్చేది లేదని 2024 అక్టోబరు 25న కౌన్సిల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ తెలిపింది. 2024 నవంబరు 20న యూనివర్సిటీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌లో ప్రిన్సిపల్, అసోసియేట్ ప్రొఫెసర్లను తాత్కాలిక పద్ధతిలో నియమించాలని నిర్ణయించారు. దీనికి సంబంధించి ప్రభుత్వ ఉన్నత విద్యాశాఖ 2025 జులై 2న అనుమతి -మిగతా 2లో

## పక్కా ప్రణాళికతోనే జగన్ పర్యటనలు చేస్తున్నారు

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 06)**



వైసీపీ అధినేత జగన్ చేపడుతున్న పర్యటనలపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రైతుల సమస్యలను పరిష్కరించాలనే ఆలోచన జగన్‌కు లేదని, కేవలం రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించేందుకే పక్కా ప్రణాళికతో యాత్రలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. బుధవారం కేబినెట్ సమావేశం అనంతరం మంత్రులు నాదెండ్ల మనోహర్, అనగాని సత్యప్రసాద్‌తో కలిసి అచ్చెన్నాయుడు మీడియాతో మాట్లాడారు. జగన్ పర్యటనలు సినిమా సెట్టింగుల్లా ఉన్నాయని అచ్చెన్నాయుడు ఎద్దేవా చేశారు. "పరామర్శకు -మిగతా 2లో

## పోలీసులకు మరోసారి సీరియస్ వార్నింగ్ ఇచ్చిన జగన్

### రైతుల పట్ల పోలీసుల తీరుపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డ జగన్
### ఎల్లకాలం ఇదే ప్రభుత్వం ఉండదని పోలీసులకు హెచ్చరిక

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 06)**



"ఎల్లకాలం ఇదే ప్రభుత్వం అధికారంలో ఉండదు. రేపు రాబోయేది జగన్ ప్రభుత్వం. ఈ విషయం గుర్తుంచుకోండి" అంటూ హెచ్చరికలు జారీ చేశారు. గిట్టుబాటు ధర లేక నష్టపోతున్న మామిడి రైతులను పరామర్శించేందుకు బుధవారం ఆయన చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మార్కెట్‌కు వెళ్లారు. ఈ సందర్భంగా రైతుల పట్ల పోలీసులు వ్యవహరిస్తున్న తీరుపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు."రైతుల తలలు పగలగొడతారా? 1,200 -మిగతా 2లో

## ఏపీలో నేడు మెగా పేరెంట్ టీచర్ మీటింగ్

మీటింగ్ (పీటీఎం) 2.0" నిర్వహించనుంది. ఒకేరోజు దాదాపు 2.28 కోట్ల మందిని భాగస్వాములను చేస్తూ సరికొత్త రికార్డు సృష్టించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసింది. పుట్టపర్తి నియోజకవర్గంలోని కొత్తచెరువు జిల్లా పరిషత్ పాఠశాలలో జరిగే ప్రధాన కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ హాజరుకానున్నారు. ఈ బృహత్తర కార్యక్రమంలో రాష్ట్రంలోని ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేటు పాఠశాలలు, జూనియర్ కాలేజీలతో కలిపి మొత్తం 61 వేల విద్యా సంస్థలు పాలుపంచుకోనున్నాయి. ఈ సమావేశంలో 74.96 లక్షల మంది విద్యార్థులు, 3.32 లక్షల మంది ఉపాధ్యాయులు, కోటిన్నరకు పైగా తల్లిదండ్రులు, దాతలు, పూర్వ విద్యార్థులు పాల్గొననున్నారు. కార్పొరేట్ పాఠశాలలకే పరిమితమైన పేరెంట్ టీచర్ సమావేశాలను ప్రభుత్వ బడుల్లోనూ నిర్వహించాలన్న మంత్రి నారా లోకేశ్ ఆలోచనతో ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇది రెండో ముఖ్యమైన విద్యా సంబంధిత కార్యక్రమం కావడం గమనార్హం.

ఈ సమావేశం ద్వారా తమ పిల్లల చదువు, ప్రవర్తన, ఇతర నైపుణ్యాల పురోగతిని తల్లిదండ్రులు నేరుగా ఉపాధ్యాయులను అడిగి తెలుసుకోవచ్చు. విద్యార్థుల సమగ్ర ప్రోగ్రెస్ కార్డులను ఈ సందర్భంగా తల్లిదండ్రులకు అందజేస్తారు. అంతేకాకుండా, పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు, బోధన తీరుపై తల్లిదండ్రులు తమ అభిప్రాయాలను, సూచనలను ప్రభుత్వానికి తెలియజేసేందుకు ఇది ఒక చక్కటి వేదికగా ఉపయోగపడనుంది. ఈ కార్యక్రమాన్ని ఏటా పండుగ వాతావరణంలో నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

## 'రిటైర్మెంట్' తర్వాత.. అమిత్ షా ప్లాన్ ఇదేనా..?

రసాయన ఎరువులతో పండించే పంటలతో వివిధ ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. ప్రకృతి వ్యవసాయం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. శరీరాన్ని వ్యాధులకు దూరంగా ఉంచడంతోపాటు వ్యవసాయ ఉత్పాదకతను పెంచుతుంది" అని అమిత్ షా పేర్కొన్నారు.సహకార శాఖ మంత్రిగా తన ప్రయాణం ఎంతో అద్భుతంగా ఉందని అమిత్ షా పేర్కొన్నారు. "హోంశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పుడు ముఖ్యమైన శాఖ ఇచ్చారని అందరూ అన్నారు. కానీ, సహకారశాఖ మంత్రి బాధ్యతలు అప్పగించినప్పుడు మాత్రం.. హోంశాఖ కంటే పెద్ద శాఖ ఇచ్చారని నేను భావించా. ఎందుకంటే ఈ శాఖ దేశంలోని రైతులు, పేదలు, గ్రామాలు, పశుసంపద కోసం పనిచేస్తుంది" అని కేంద్ర మంత్రి వివరించారు.

## మమ్మల్ని నొప్పించడానికే బ్రిక్స్

మీరు తెలివైన అధ్యక్షుడైతే దానిని ఎప్పటికీ కోల్పోరు. మేం ఒకవేళ డాలరు ప్రామాణికాన్ని కోల్పోతే అతి పెద్ద ప్రపంచ యుద్ధంలో ఓడిపోయినట్లే. అలాంటి దేశంగా మిగిలిపోవడానికి సిద్ధంగా లేం. అలాంటిది జరగనివ్వం. డాలర్ ఎప్పటికీ రారాజే. దానిని అలాగే కొనసాగిస్తాం. ఎవరైనా దీనిని సవాలు చేయడానికి ప్రయత్నిస్తే భారీ మూల్యం చెల్లించక తప్పదు. కానీ ఎవరూ అలా మూల్యం చెల్లించడానికి ముందుకొస్తారని అనుకోవడం లేదు' అని ట్రంప్ పేర్కొన్నారు. ఆది, సోమవారాల్లో బ్రెజిల్‌లో జరిగిన బ్రిక్స్ సదస్సు నేపథ్యంలో ట్రంప్ చేసిన ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. రష్యా అధ్యక్షుడు పుతిన్ పట్ల తాను సంతోషంగా లేనని, ఆయన అనేక మంది పౌరుల్ని చంపుతున్నారని ట్రంప్ వ్యాఖ్యానించారు.

### మొదటిపేజీ తరువాయి

## విజయవాడ లెనిన్ సెంటర్ పేరు మార్చాలి

ఈ సందర్భంగా మాధవ్ డిమాండ్ చేశారు. భారత దేశానికి ఎలాంటి సంబంధం లేనప్పుడు లెనిన్ పేరు పెట్టాల్సిన అవసరమేంటని ప్రశ్నించారు. నూతన అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన మాధవ్‌కు పార్టీ సీనియర్ నేతలు దగ్గుబాటి పురందేశ్వరి, సోము వీర్రాజు, సత్యకుమార్, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తదితరులు అభినందనలు తెలిపారు.

## పక్కా ప్రణాళికతోనే జగన్ పర్యటనలు చేస్తున్నారు

వెళ్తే రైతులను కలిసి మాట్లాడాలి కానీ, ఐదారు జిల్లాల నుంచి జనాన్ని తరలించడం ఎందుకు? ముందుగా వేసుకున్న పథకం ప్రకారమే రోడ్లపై మామిడి పండ్లను పోశారు. ఇది క్రిమినల్ మైండ్‌తో చేసే పని" అని మండిపడ్డారు. ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తి ఇలాంటి చర్యలతో సమాజానికి ఏం సందేశం ఇస్తున్నారని ప్రశ్నించారు.తోతాపురి మామిడి రైతుల సమస్యపై ప్రభుత్వం వెంటనే స్పందించిందని అచ్చెన్నాయుడు తెలిపారు. ఈసారి 7 లక్షల మెట్రిక్ టన్నుల బంపర్ క్రాప్ రావడం, పల్ప్ పరిశ్రమల వద్ద గతేడాది నిల్వలు ఉండటంతో ధర పడిపోయిందన్నారు. ఈ నేపథ్యంలో, పరిశ్రమలతో మాట్లాడి కిలో మామిడిని రూ.8కి కొనేలా ఒప్పించామని, ప్రభుత్వం తరపున కిలోకు రూ.4 చొప్పున సాయం అందిస్తున్నామని వివరించారు. ఇప్పటికే అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లో కొనుగోళు జరుగుతున్నాయని స్పష్టం చేశారు.

ప్రభుత్వం రైతులను ఆదుకుంటున్న తర్వాత కూడా జగన్ పర్యటనలు చేయడం వెనుక దురుద్దేశం ఉందని అన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా చేయాలన్నదే ఆయన లక్ష్యంగా కనిపిస్తోందని విమర్శించారు.

## పోలీసులకు మరోసారి సీరియస్ వార్నింగ్ ఇచ్చిన జగన్

మందిని జైళ్లలో పెడతారా? అసలు రాష్ట్రంలో ఉంది పోలీసులా? రాక్షసులా?" అంటూ జగన్ తీవ్రస్థాయిలో ప్రశ్నించారు. రైతులను రౌడీ షీటర్లలా పరిగణిస్తూ దురుసుగా ప్రవర్తించడం సరికాదని మండిపడ్డారు. అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వ ప్రలోభాలకు, ఇచ్చే లంచాలకు లొంగవద్దని పోలీసులకు హితవు పలికారు."రేపు ఇదే చంద్రబాబు మిమ్మల్ని కూడా మోసం చేయొచ్చు. అప్పుడు మీ తరపున పోరాటం చేయాల్సి వచ్చేది కూడా నేనే" అని జగన్ అన్నారు. కనీస మద్దతు ధర లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న మామిడి రైతుల సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. రైతుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎండగడుతూ, వారి పక్షాన నిలబడతానని భరోసా ఇచ్చారు. జగన్ పర్యటనతో బంగారుపాళ్యంలో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది.

## విద్యార్థుల భవితతో ఆడుకుని ఇప్పుడీ నాటకాలు ఎందుకు?

మంజూరు చేసి ఆ విషయాన్ని మరుసటి రోజు 3న కౌన్సిల్ ఆఫ్ ఆర్కిటెక్చర్‌కు తెలియజేసింది. మీ హయంలో కనీసం రెగ్యులర్ అధ్యాపకులు లేకుండా కన్సల్టెంట్లతో నడిపారు. వర్సిటీకి కనీస సౌకర్యాలు, భవనాలు లేకుండా నడిపింది మీరు కాదా? మీ పాపాలను సరి చేస్తూ విద్యార్థులకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోంది' అని లోకేశ్ పేర్కొన్నారు.

## ప్రభుత్వ వైద్య సేవలపై ప్రజల్లో నమ్మకం పెరిగింది

హాజరయ్యారు. "డీసీహెచ్‌ఎస్‌లు క్షేత్రస్థాయి పర్యటనలతో వైద్యశాలల పనితీరు మెరుగుపరచాలి. గతంలో వైద్యశాలల్లో లోపాలు గుర్తించకపోవడం వల్ల సరిచేసే అవకాశం లేకపోయేది. కూటమి ప్రభుత్వం వచ్చాక హాజరు, సౌకర్యాలు, మందుల పంపిణీ, వైద్య సేవలపైనా దృష్టిసారించి పేదలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నాం. ఎన్టీఆర్ వైద్యసేవలో చికిత్సకు ముందు అనుమతి ఇవ్వాల్సిన కేసుల (ప్రీ ఆథరైజేషన్) విషయంలో వెనుకబాటు సరిచేయాలి" అని మంత్రి సత్యకుమార్ తెలిపారు. ఆసుపత్రుల్లో సమస్యలను సెకండరీ హెల్త్ సంచాలకులు డాక్టర్ సిరి మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. కార్యశాలలో రాష్ట్రంలోని 26 జిల్లాల డీసీహెచ్‌ఎస్‌లు పాల్గొన్నారు. ఆసుపత్రుల్లో సేవల పర్యవేక్షణకు రూపొందించిన 'డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్' వెబ్‌సైట్‌ను మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రారంభించారు.

## ప్రధానమంత్రి నరేంద్రమోదీకి నమీబియా అత్యున్నత పురస్కారం

సందర్భంగా ఆయన ఆ దేశ అధ్యక్షురాలితో ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ఇరు దేశాల మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేసే దిశగా ఆరోగ్య సంరక్షణ, ఇంధనం వంటి కీలక రంగాల్లో సహకారం కోసం నాలుగు ఒప్పందాలపై సంతకాలు చేశారు. కాగా, నమీబియాలో పర్యటించిన మూడో భారత ప్రధానిగా మోదీ నిలిచారు.

ఈ నెల 2న ప్రారంభమైన ప్రధాని ఐదు దేశాల పర్యటనలో భాగంగా ఇప్పటికే ఘనా, ట్రినిడాడ్ అండ్ టొబాగో, అర్జెంటీనా, బ్రెజిల్ దేశాలను సందర్శించారు. బ్రెజిల్‌లోని రియోలో జరిగిన బ్రిక్స్ సదస్సులో కూడా పాల్గొన్నారు. ఈ పర్యటనలో అర్జెంటీనా మినహా మిగిలిన నాలుగు దేశాల అత్యున్నత పురస్కారాలను అందుకోవడం విశేషం.

## డిసెంబర్ నాటికి అమరావతి క్వార్టర్స్‌లోకి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు

గ్రౌండ్ వాటర్ రీఛార్జ్, వేస్ట్ వాటర్ వినియోగం ఉండాలని దిశానిర్దేశం చేశారు. చట్టసభ సభ్యుల కోసం మొత్తం 12 టవర్లలో 288 క్వార్టర్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. 35మంది మంత్రులు, 36 మంది న్యాయమూర్తుల క్వార్టర్స్ వచ్చే మార్చి నాటికి అందుబాటులోకి వస్తాయన్నారు. కృష్ణా నది వెంబడి సీఎం అధికారిక నివాసం, రాజ్‌భవన్ ఉంటాయని తెలిపారు.

**ఆగస్టులో 10 రోజులపాటు వర్షాకాల సమావేశాలు**

ఆగస్టులో పది రోజుల పాటు అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు నిర్వహించనున్నట్లు అయ్యన్నపాత్రుడు వెల్లడించారు. సెప్టెంబర్ 14, 15 తేదీల్లో తిరుపతిలో చట్టసభల జాతీయ మహిళా సాధికార సభ్యుల సదస్సు జరగనున్నట్లు తెలిపారు. ఏపీ ఆతిథ్యం ఇవ్వాలన్న లోక్‌సభ స్పీకర్ సూచనతో ఈ సదస్సు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ జాతీయ సదస్సుకు అన్ని రాష్ట్రాల నుంచి దాదాపు 50మంది సభ్యులు పాల్గొంటారన్నారు.

## సంక్షేమం అభివృద్ధే లక్ష్యంగా చంద్రన్న పాలన -యాగంటి



**(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, జులై 9)**

సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వ పాలన సాగుతుందని మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని బుధవారం దుర్గి మండలం శ్యామరాజుపురం గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల కరపత్రాలు పంపిణీ చేశారు. రాష్ట్రంలో సంక్షేమం అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందని, కూటమి ఏడాది పాలనలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందటంతో రాష్ట్ర ప్రజలందరూ సంతోషంతో వున్నారని యాగంటి మల్లికార్జునరావు అన్నారు. ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం ఏడాదిగా చేపట్టిన సంక్షేమం, అభివృద్ధిని వివరించారు. మహిళలు, వృద్ధులు, విద్యార్థులతో మాట్లాడి సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. సీఎం చంద్రబాబు నాయుడు రాష్ట్రాభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తున్నారన్నారు. ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలు ప్రజలకు వివరించేలా సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని సీఎం చంద్రబాబు రూపొందించటం జరిగిందన్నారు. ఎన్డీయే కూటమి ఏడాది పాలనలో ఇంటింటికి సంక్షేమం అందితే వైసీపీ పాలనలో ఇంటింటికి మోసం జరిగిందన్నారు. వైసిపి పాలనలో రాష్ట్రంలో ఎలాంటి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు జరగలేదన్నారు. ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రంలో ప్రజలకు సంక్షేమ పథకాలు అందటంతో పాటు, అభివృద్ధి కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. అటు సంక్షేమం, ఇటు అభివృద్ధి ఒకేసారి అమలు చేయగలిగిన ఏకైక నాయకుడు సీఎం చంద్రబాబు నాయుడు అంటూ కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా నిర్వహిస్తున్న సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన వస్తోందని అన్నారు. ఎలాంటి రాజకీయ జోక్యం, పైరవీలు, షరతులు లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు, సూపర్ సిక్స్ హామీలను అమలు చేస్తున్నట్లు తెలిపారు.గత ప్రభుత్వం పేదలకు రూ.5 రూ అన్నం పెట్టే అన్న క్యాంటీన్లు మూసివేస్తే.సీఎం చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే రాష్ట్రంలో 204 అన్న క్యాంటీన్లు పునరుద్ధరించినట్లు తెలిపారు. ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తుండటంతో పాటు, తల్లివందనం పథకం కింద ఇంట్లో ఎంత మంది చదువుకుంటే అంతమందికి పదిహేను వేల రూపాయలు ఇవ్వటం జరిగిందన్నారు. అదే విధంగా ఆగస్టు 15వ తేదీ నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేయబోతున్నారని, అలాగే. పి 4 లింక్ ద్వారా ప్రతి నెల మహిళలకు ప్రతినెల రూ.1500 భృతి ఇచ్చేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ప్రతి ఇంటికి సంక్షేమాన్ని తీసుకెళ్లలన్నదే సీఎం చంద్రబాబు నాయుడు సంకల్పమన్నారు. రాష్ట్రం మెరుగైన పాలన వైపు ముందడుగు వేస్తోందన్నారు.ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని, వాటిని పరిష్కరించడానికి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు యాగంటి మల్లికార్జున రావు పేర్కొన్నారు. పల్నాడు ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు సహకారంతో, మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ముందు చూపుతో మాచర్ల నియోజకవర్గం అభివృద్ధిలో పరుగులు పెడుతుందని యాగంటి మల్లికార్జున రావు వెల్లడించారు. రాజకీయం అంటే అధికారం చెలాయించడం కాదు. ప్రజలిచ్చిన అధికారాన్ని దేశ, రాష్ట్ర ప్రజల అభివృద్ధికి వినియోగించడం అని తెలిసిన వ్యక్తి మన నారా చంద్రబాబు నాయుడు అని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి యాగంటి నరేష్, బూత్ ఇంచార్జి మారబోయిన బుజ్జి, గ్రామపార్టీ అధ్యక్షుడు బట్టు శ్రీను , గ్రామ సర్పంచ్ తాటి రామారావు, మండల పార్టీ అధ్యక్షుడు జానకిరామయ్య, పసుమర్తి బుజ్జి, గౌరీ, నాగేశ్వరావు, సీతయ్య మండల నాయకులు మాగులూరి నారయ్య, మేకల దాసు, తిక్క కొండలు,ప్రసాద్, సింగు నాగేశ్వరావు, దిగుమార్తి సుబ్బారావు, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అఖిలభారత సార్వత్రిక సమ్మె విజయవంతం

**(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, జులై 9)**



అఖిలభారత సార్వత్రిక సమ్మె కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సమ్మె చేయడం జరిగింది. ముందుగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యూనియన్ బ్యాంక్, పిడిసిసి బ్యాంక్, ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్, పోస్ట్ ఆఫీస్, తహసీల్దార్ కార్యాలయం, మండల ప్రజా పరిషత్ కార్యాలయం, మండల విద్యా కేంద్రం, పంచాయతీరాజ్ ఆఫీస్, సి డి ఓ ఆఫీస్ సమ్మెకు సహకరించమని అడిగిన వెంటనే సమ్మెకు పూర్తి మద్దతు ప్రకటించి తమ ఆఫీసులో మూసివేయడం జరిగింది. అనంతరం అంగనవాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్, ఆశ వర్కర్స్ యూనియన్, ఆటో వర్కర్స్ యూనియన్, వ్యవసాయ కార్మికులు, కౌలు రైతు, రైతు సంఘాల ఆధ్వర్యంలో లేబర్ కోర్స్ రద్దు చేయాలని ముక్తకంతంతో తాసిల్దార్ కార్యాలయం నుండి ఆర్టీసీ డిపో సెంటర్ వరకు భారీ ఎత్తున ప్రదర్శన చేయడం జరిగినది ఆ ప్రదర్శనలో లేబర్ కోడు రద్దు చేయాలని పాత కార్మిక చట్టాలు అమలు చేయాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగనవాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆశా వర్కర్లకు 26000 నినాదాలు చేస్తూ మండల కేంద్రంలో పెద్ద ఎత్తున సమ్మె చేయడం జరిగినది దీని ఉద్దేశించి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కేజీ మస్తాన్ మాట్లాడుతూ కార్మిక పాత చట్టాలు అనేక పోరాటాలు చేసిన ఫలితంగా వచ్చిన చట్టాలు,ఆ చట్టాలను నిర్వేదం చేసి కార్మికులను ఎట్టి బానిసలుగా మార్చే విధానంతో కూడిన చట్టాలు కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఎన్డీఏ కూటమి కొత్త చట్టాలు తీసుకు రావటం దేశానికి ప్రమాదం, అనేక పోరాటాలు చేసినటువంటి ఫలితంగా రోజుకు ఎనిమిది గంటల పని దినం ఆనాటి ప్రభుత్వం ప్రకటించడం జరిగింది అనేక మంది అమరులు సాధించిన చట్టం ఎనిమిది గంటల పని, కానీ ఎన్డీఏ కూటమి బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు ఊడిగం, చేయడం కోసం భారతదేశంలో ఉన్నటువంటి కార్మిక వ్యవస్థను కట్టు బానిసలుగా తయారుచేసి విధానాలతో చట్టాలు తీసుకురావడం ఈ దేశం ముందుకు పోతుందా అని చెప్పి మేము పత్రిక ద్వారా అడగదల్చాం, అంతేకాకుండా ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించి కార్పొరేట్లకు లాభాలు చేకూర్చేటువంటి పని కేంద్ర ప్రభుత్వం చేయటం శోచనీయమని ఆయన అన్నారు అందుకనే భారతదేశవ్యాప్తంగా ఈరోజు సార్వత్రిక సమ్మె చేసి ప్రభుత్వ వ్యతిరేకితను తెలియజేయడం కోసం ఈ యొక్క ప్రదర్శనలు ఈ సమ్మె అని చెప్పి మేము భావిస్తా ఉన్నాం కనుక ఇప్పుడైనా కేంద్ర ప్రభుత్వం కళ్ళు తెరిచి పాత చట్టాన్ని అమలు చేయాల్సిన అవసరం ఉందని చెప్పి అలా కాన్నిపక్షంలో భవిష్యత్తులో కార్మిక ఉద్యమాలు చేయాల్సినటువంటి పరిస్థితి ఉంటుందని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మల్లెల కొండయ్య, ఐఎఫ్టియు మండల నాయకులు వై చంద్రశేఖరరావు, ఆంధ్ర ప్రగతిశీల మహిళా జిల్లా నాయకులు భారతి గారు, ఐ ఎఫ్ టు యు నాయకులు కృష్ణ, సిఐటియు మండల నాయకులు గడ్డం వందనం, వై రూబెన్, అంగనవాడి మండల నాయకులు పున్నమ్మ ఆదిలక్ష్మి నిర్మల సరళ సుజాత ఆశా వర్కర్స్ యూనియన్ నాయకురాలు విజయలక్ష్మి రవణమ్మ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి పారాబత్తిని శ్రీనివాసరావు, అంగలకుర్తి బ్రహ్మయ్య, కౌలు రైతు సంఘం జిల్లా నాయకులు మల్లెల చినపేతురు, రైతు సంఘం జిల్లా నాయకులు ముప్పరాజు చిన్న బ్రహ్మయ్య, వై రూబెన్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పెరికల ఆదాం, తదితరులు పాల్గొన్నారు.

## ఏఎస్ఐగా పదోన్నతి పొందిన కోటేశ్వరరావుకు అభినందనలు

**(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, జులై 9)**

జిల్లాలో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న పలువురుని ఏఎస్ఐలుగా పదోన్నతి పొందారు. పదోన్నతి పొందిన వారికి జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ అభినందనలు తెలిపారు. పదోన్నతుల్లో భాగంగా కొండపి పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ కే కోటేశ్వరరావు ఏఎస్ఐగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావును కొండపి సీఐ సోమశేఖర్, ఎస్ఐ ప్రేమ కుమార్, స్టేషన్ ఏఎస్ఐ ఎంకమ్మరావు, పోలీస్ సిబ్బంది అభినందనలు తెలిపారు. ఏఎస్ఐ కోటేశ్వరరావు మాట్లాడుతూ తన స్టేషన్ సిబ్బంది సహకారంతోనే ఏఎస్ఐ స్థాయికి ఎదిగానని తెలిపారు. అందుకు ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.



షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం



## ఒంగోలులో చేయాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై చర్చ

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 9)**

టీడీపీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును ఉండవల్లి లోని వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి, ఒంగోలు నియోజకవర్గంలో జరుగుతున్న పార్టీ కార్యక్రమాలపై, ఒంగోలు నియోజకవర్గంలో చేయవలసిన అభివృద్ధి కార్యక్రమాల పై వారితో ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు చర్చించారు.



# ముగ్గురు మొనగాళ్లు

## మార్కాపురంలో తిరుగుండదని ప్రజల హర్షధ్వానాలు

### త్రిమూర్తుల ప్రతిష్టాత్మక పునరాగమనం

**(షణ్ముఖ వెలుగు బ్యూరో, ప్రకాశం, జులై 9)**

గడిచిన ఎన్నికల సమయంలో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సోదరులు కలిసి ఉన్న సందర్భం చోటు చేసుకుంది. చాలా కాలం తర్వాత మరలా బుధవారం మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డితో ఆయన సోదరులు కందుల రామిరెడ్డి, కందుల వేణుగోపాల్‌రెడ్డిలు (ముగ్గురు మొనగాళ్లు) పాల్గొని మార్కాపురం పట్టణాన్ని సందడి చేశారన్న వార్తతో మార్కాపురం చుట్టుపక్కల ప్రాంతాల్లో హర్షాతిరేకం నెలకొంది. "మార్కాపురంలో ఇక తిరుగుండదు" అంటూ ప్రజలు హర్షధ్వానాలు చేశారు. సుపరిపాలనలో తొలి ఏడాది సందర్భంగా పట్టణంలో జరిగిన కార్యక్రమంలో త్రిమూర్తులు ఒకే చోట పాల్గొనడం విశేషంగా మారింది. వారిని చూసిన ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, ఆశీర్వాదాలు అందిస్తూ ఆప్యాయంగా పలకరించారు. ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న అభిమానులకు ఇది అత్యంత ఆనందదాయకమైన క్షణంగా నిలిచింది.

**ప్రజల్లో కొత్త ఉత్సాహం**

కందుల కుటుంబానికి మార్కాపురంలో ఉన్న అనుబంధం, చరిత్ర ప్రజల మనసుల్లో ఇప్పటికీ గాఢంగా ఉంది. రాజకీయంగా గ్యాప్ వచ్చినా, ప్రజల మద్దతు మాత్రం తగ్గలేదని ఈ కార్యక్రమం మరోసారి నిరూపించింది. వారిని చూసేందుకు పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చారు. యువత నుంచి పెద్దల వరకు ప్రతి ఒక్కరూ వారిని ఆప్యాయంగా పలకరించడం గమనార్హం. కందుల నారాయణరెడ్డి గత ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత, పరిపాలనలో ప్రజలకు అందుబాటులో ఉండేందుకు చేసిన కృషికి ఇది ఒక గుర్తింపు లాంటి అంశంగా మారింది. ఆయన సోదరులిద్దరూ కూడా నెమ్మదిగా సమాజంలో తమ పాత్రను విస్తరిస్తున్నారు. ఈ పునరాగమనం ద్వారా, మార్కాపురంలో రాజకీయ సమీకరణలు మారే అవకాశాల పై చర్చ మొదలైంది. కందుల కుటుంబం తిరిగి రాజకీయంగా పూర్తిగా చురుకుగా మారితే, ప్రాంత అభివృద్ధి దిశగా మరిన్ని మెరుగైన కార్యక్రమాలు జరగనున్నాయన్న విశ్వాసం ప్రజల్లో ఉంది.

**సుపరిపాలనలో భాగంగా పలు సంకేతాలు**

ఈ కార్యక్రమం ద్వారా కందుల త్రిమూర్తులు తమ ఏకతానాన్ని ప్రదర్శించడమే కాకుండా, ప్రజల సంక్షేమం పట్ల తమ నిబద్ధతను మరోసారి స్పష్టం చేశారు. "ఇదంతా కేవలం ఒక కార్యక్రమం కాదు... ఇది ప్రజలతో మాకు ఉన్న అనుబంధానికి నిదర్శనం" అంటూ నేతలు వ్యాఖ్యానించారు. సుదీర్ఘ విరామం తర్వాత కందుల సోదరులు ఒకే వేదిక పై ప్రత్యక్షం కావడం, రాజకీయంగా నూతన జోష్ అందించిందని విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రజల్లోని స్పందన చూస్తుంటే, మార్కాపురం రాజకీయ భవిష్యత్తు పై ఇది కొత్త అధ్యాయం ప్రారంభమైనట్లు కనిపిస్తోంది.

ఈ కార్యక్రమంతో ప్రజల్లో నమ్మకం పెరిగింది, నాయకుల్లో ఏకతానానికి శుభసంకేతం వెలుగింది...మార్కాపురంలో తిరుగుండదనే సంకల్పం బలపడింది.

# ప్రభుత్వం వద్దు....ప్రయివేటు ముద్దు

## ఆశావర్కర్ల తీరూ.....తెన్నూ....!

### ప్రయివేట్ వైద్యాశాల సమావేశంలో ఆశావర్కర్లు






**(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, జులై 9)**

మండల కేంద్రమైన కొండపి బస్టాండ్ సెంటర్ సమీపంలోని ఓ ఆర్ఎంపీ వైద్యశాలలో మంగళవారం ఒంగోలుకు చెందిన ఓ ప్రయివేటు ఫెర్టిలిటి వైద్యశాల ఆధ్వర్యంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జీతాలు తీసుకుంటున్న ఆశా వర్కర్లు మాత్రమే పాల్గొనడం అందరిని ఆశ్చర్యనికి గురిచేసింది. ఓ పక్క మంత్రి స్వామి సమావేశాలు పెట్టి మండలంలోని సీహేచ్‌సీ, పీహేచ్‌సీలకు గర్భిణీలను తీసుకురావాల్సిన బాధ్యత ఆశా వర్కర్లదే అని చెప్పారు. ప్రభుత్వ వైద్యశాలకు తీసుకొచ్చిన వాళ్ళకి ప్రోత్సాహక నగదు కూడా ఇస్తున్నారు. పాపం ప్రభుత్వం ఇచ్చేవి సరిపోవడం లేదేమో తెలియదు కాని మంగళవారం పెట్లూరు హాస్పటల్లో రివ్యూ మీటింగ్ నిర్వహించిన సమావేశంలో పాల్గొని వెంటనే ఇక్కడ హాజరయ్యారు. ఇలాంటి ఆశా వర్కర్లను నమ్ముకొని ప్రభుత్వ వైద్యాశాలలను అభివృద్ధి చేస్తాం అనే మాటలు వింటుంటే హాస్యాస్పదంగా ఉందని స్థానికులు చర్చించుకోవడం గమనార్హం....! ఈ సందర్భంగా సమావేశానికి వచ్చిన ఆశా వర్కర్లకు సదరు హాస్పిటల్ ఆధ్వర్యంలో ఓ చిన్న వాటర్ బాటిల్ కూడా గిఫ్ట్‌గా అందజేశారు....

## మాగుంట చొరవతో ఒంగోలు విమానాశ్రయ ఫీజిబిలిటీ రిపోర్టుకు టెండర్లు పిలిచిన కార్పొరేషన్



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 9)**

ఒంగోలులో విమానాశ్రయం ఏర్పాటు పై ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి విజ్ఞప్తి పై కేంద్ర నిపుణుల బృందం రాష్ట్ర నాయకులు, అధికారులలో కలసి ఒంగోలు పట్టణానికి అతి సమీపంలో అల్లూరు, ఆలూరు గ్రామాల మధ్యన వున్న స్థలాన్ని పరిశీలించి అన్ని విషయాలు ఢిల్లీలో పరిశీలించి విమానాశ్రయం ఏర్పాటుపై తుది నివేదిక ఇస్తామని బృందం తెలిపింది. ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి చొరవతో ఈ ప్రాజెక్ట్ పై ఫీజిబిలిటీ రిపోర్ట్ (సాధ్యత నివేదిక) తయారు చేసేందుకు సలహాదారు (కన్సల్టెంట్) ఎంపికకు ఆంధ్రప్రదేశ్ ఎయిర్ పోర్టుల డెవలప్మెంట్ కార్పొరేషన్ అధికారులు 08-07-2025 తేదీన ప్రకటన ఇచ్చారు. దాని ప్రకారం ఆసక్తి గల సలహాదారులు 29-07-2025 తేదీ లోపల వారి ప్రతిపాదనలు పంపాల్సి ఉందన్నారు. తుది రిపోర్టు వచ్చిన వెంటనే విమానాశ్రయ నిర్మాణంపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి తెలియజేశారు.

# రైతులు నష్టపోకుండా చర్యలు

## జిల్లా ఇంచార్జి కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 9)**

పొగాకు రైతులు నష్టపోకుండా రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకోవడం జరుగుచున్నదని రైతులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా ఇంచార్జి కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ పేర్కొన్నారు. బుధవారం జిల్లా ఇంచార్జి కలెక్టర్ ఆర్ గోపాలక్రిష్ణ మద్దిపాడు మండలం, గార్లపాడు గ్రామంలో గల పొగాకు కొనుగోలు కేంద్రంను సందర్శించి, పొగాకు కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ రైతులతో మాట్లాడుతూ కొనుగోలు కేంద్రానికి ఎన్ని క్వింటాళ్ల పొగాకు తెచ్చారు. షెడ్యులు ప్రకారం కొనుగోలు చేస్తున్నారా, కొనుగోలు కేంద్రంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. రైతులు తెచ్చిన పొగాకు బేళ్ళ నిల్వలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా, ఎంత స్టోరేజ్ చేయవచ్చు, కొనుగోలు అనంతరం రైతులకు నగదు చెల్లింపు ఎలా ఉంటుంది తదితర వివరాలతో పాటు పొగాకు కొనుగోలు విధానాన్ని గురించి మార్క్ ఫెడ్ అధికారుల నుండి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ శ్రీ ఆర్ గోపాల క్రిష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 15 రోజుల నుండి గార్లపాడులోని కొనుగోలు కేంద్రంలో హెచ్ డి బార్లీ పొగాను మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేయడం జరుగుచున్నదన్నారు. ఇప్పటి వరకు జిల్లాలో 110 మంది పొగాకు రైతుల వద్ద నుండి 3 కోట్ల రూపాయల విలువ గల 360 మెట్రిక్ టన్నుల పొగాకును కొనుగోలు చేయడం జరిగిందన్నారు. సిఎం యాప్‌లో పొగాకు రైతులు తమ పేర్లను నమోదు చేసుకున్న తరువాత, నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం రైతుల వద్ద నుండి మార్క్ ఫెడ్ ద్వారా పొగాకును కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. సెప్టెంబర్ నెల వరకు కొనుగోలు చేయడం జరుగుతుందని, పొగాకు రైతులేవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. ప్రభుత్వం జారి చేసిన మార్గదర్శకాల ప్రకారం గ్రేడింగ్ చేసుకొని బేళ్ళ తీసుకువస్తే మార్క్‌ఫెడ్ వారు కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. పొగాకు రైతులకు మేలు చేకూరేలా పొగాకు కొనుగోలుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంట ఒంగోలు రెవెన్యూ డివిజనల్ అధికారి లక్ష్మి ప్రసన్న, మార్క్‌ఫెడ్ డిఎం హరికృష్ణ, మద్దిపాడు తహసిల్దార్ ఆదిలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.











# ఆంధ్రప్రదేశ్ బిజెపి అధ్యక్షుడిగా పివిఎన్ మాధవ్

## మాధవ్‌కు అభినందనలు తెలిపిన బెల్లంకొండ విజయలక్ష్మి



**(షణ్ముఖ వెలుగు, విజయవాడ, జులై 9)**
ఆంధ్రప్రదేశ్ బిజెపి అధ్యక్షుడిగా ఎన్నికైన పివిఎన్ మాధవ్ విజయవాడ రాష్ట్ర కార్యాలయంలో బుధవారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# కార్మిక చట్టాల అమలు కై సార్వత్రిక సమ్మె





**(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, జులై 9)**
దేశవ్యాప్త ప్రజా,కార్మిక సంఘాల ఐక్యవేదిక భాగంగా బుధవారం తహసీల్దార్ కార్యాలయం దగ్గర సార్వత్రిక సమ్మె నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న కార్మిక కోడ్‌లు రద్దు చేయవద్దని, స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులను గుర్తించాలని, కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని, ఉపాధి హామీ రోజు కూలి 600 ఇవ్వాలని, ఇ ఎస్ఐ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మించాలని పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్ పుల్లారావుకు కార్మికులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు సిహెచ్ వినోద్, అంగనవాడి యూనియన్ జిల్లా అధ్యక్షులు వై సత్యవతి, సెక్టార్ నాయకులు మధురవాణి, పోలమ్మ, ఎంబిటి వాణి, మల్లేశ్వరి, రామలక్ష్మి, ఆశా వర్కర్ల యూనియన్ నాయకులు అమ్మాజీ, అవంతి, నాగలక్ష్మి, శ్యామల సిఐటియు మండల నాయకులు సుబ్బయ్య, అంగన్వాడి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు

# మండల టిడిపి కార్యాలయంలో విస్తృత సమావేశం





**(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, జులై 9)**
స్థానిక టిడిపి కార్యాలయంలో బుధవారం మండల పార్టీ అధ్యక్షుడు అనుమోలు సాంబశివరావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సుపరిపాలనలో తొలి అడుగు ప్రతి ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలలో గ్రామంలోని ప్రజలకు అందుతున్నాయా లేదా ఆరా తీసి, ప్రజల సమస్యలు తెలుసుకోవాలని, మై టిడిపి యాప్ లో నమోదు చేసి, పరిష్కారం చేయాలన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాదైనా సందర్భంగా ప్రభుత్వం పనితీరులు ప్రజల్లోకి తీసుకొని వెళ్లడానికి తెలుగుదేశం పార్టీ ఇంటింటా కార్యక్రమాన్ని స్వీకారం చుట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి మోరు బోయిన మాల్యాద్రి, ఉపాధ్యక్షుడు తానికొండ మహేంద్ర మండల నాయకులు కంటు గోపి, ఎర్ర నరేంద్ర, మండవ మురళి, మన్యం మల్లికార్జున, కూనం మాధవరెడ్డి,అనుమోలు సుధాకర్, కాటూరి మాధవరావు, తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలి

గొట్టిపాటి నాగేశ్వరరావు, ఎస్‌వి బ్రహ్మం డిమాండ్
సార్వత్రిక సమ్మెకు ఎపిడబ్యుజెఎఫ్ జిల్లా కమిటీ మద్దతు







**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 9)**
కార్మికులను బానిసలుగా మార్చే నాలుగు లేబర్ కోడ్‌లను కేంద్ర ప్రభుత్వం రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (ఎపిడబ్ల్యుజెఎఫ్) జిల్లా కమిటీ నేతలు డిమాండ్ చేశారు. కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఒంగోలు కలెక్టరేట్ వద్ద బుధవారం జరిగిన సార్వత్రిక సమ్మెకు ఎపిడబ్ల్యుజెఎస్ జిల్లా కమిటీ మద్దతు తెలియజేసింది. కలెక్టరేట్ నుంచి జర్నలిస్టులు ప్రదర్శన చేపట్టి సార్వత్రిక సమ్మెలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎపిడబ్ల్యుజెఎఫ్ జిల్లా మాజీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గొట్టిపాటి నాగేశ్వరరావు, ఎస్‌వి బ్రహ్మం మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఉద్యోగ, కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందన్నారు. సమ్మెను హక్కును రద్దు చేశారని, యూనియన్ల ఏర్పాటు వ్యతిరేకిస్తున్నారన్నారు. కార్మిక వ్యతిరేక విధానాలను ఖండిస్తూ కేంద్ర కార్మిక సంసూల చేపట్టిన సార్వత్రిక సమ్మెకు ఎపిడబ్ల్యుజెఎఫ్ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందన్నారు. భవిష్యత్తులో వారు చేపట్టే కార్యక్రమాల్లో తాము పాల్గొంటామన్నారు. అదే విధంగా జర్నలిస్టుల వేతన చట్టం 1958 పునరుద్ధరించాలని, వర్కింగ్ జర్నలిస్టుల చట్టం 1955 పునరుద్ధరించాలని వారు డిమాండ్ చేశారు. జర్నలిస్టుల పెండింగ్ సమస్యలు పరిష్కరించే వరకు పోరాటాన్ని కొనసాగిస్తామని వారు తెలియజేశారు. కార్యక్రమంలో ప్రజాశక్తి జనరల్ మేనేజర్ ఎంఎల్వి ప్రసాదరావు, సీనియర్ జర్నలిస్ట్ పి విజయ భాస్కర్‌రెడ్డి, ఎపిడబ్ల్యుజెఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు వి భక్తవత్సలం, జిల్లా కార్యదర్శి దాసరి సునీల్, కార్యదర్శి సేక్ ఖుషిదా, ప్రచార కమిటీ కార్యదర్శి మీడియా కో ఆర్డినేటర్ ఎల్ రాజు, జర్నలిస్టులు వి కోటయ్య, బొడ్డు శ్రీనివాసరావు, షేక్ సజీర్, పి శ్రీనివాసరావు, ఆర్ తారకరామారావు, జి శేషుబాబు, ఎస్ సురేష్ కుమార్, ఏ బ్రహ్మయ్య, పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాద బాధితులకు శివశక్తి సాయం అభినందనీయం

## ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు



**(షణ్ముఖ వెలుగు, వినుకొండ, జులై 9)**
అగ్ని ప్రమాద బాధితులకు అండగా నిలుస్తూ సాయం చేస్తున్న శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ సేవలు అభినందనీయమని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు అన్నారు. నియోజకవర్గంలోని బొల్లాపల్లి మండలం సరికొండ పాలెం గ్రామంలో ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన దాచి బ్రహ్మయ్య, అనిల్, పాపయ్య బాధిత కుటుంబాలకు శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు చేతుల మీదగా సాయం అందజేశారు. అగ్ని ప్రమాద బాదిత కుటుంబాలకు వంటసామాగ్రి, నిత్యవసర సరుకులు, బియ్యం, దుస్తులు, ఆర్థిక సాయాన్ని అందజేశారు. శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ చైర్ పర్సన్ గోనుగుంట్ల లీలావతి ఆధ్వర్యంలో చేస్తున్న సేవలు అభినందనీయమని ఆయన కొనియాడారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలిచి అన్ని విధాల ఆదుకుంటుందన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, మేనేజర్ రమేష్, నాయుకులు, తదితరులు పాల్గొన్నారు.



# హనుమంతునిపాడులో కదలిన కార్మిక సంఘాలు

**(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, జులై 9)**
మండల కేంద్రంలో దేశవ్యాప్తంగా జరుగుతున్నటువంటి సార్వత్రిక సమ్మెలో భాగంగా అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ , యూనియన్ ఆశా వర్కర్స్ యూనియన్ వీఆర్ఏ ఉపాధి కూలీల సంఘం ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం తదితర ప్రజాసంఘాలు మండలంలో ర్యాలీ నిర్వహించి అనంతరం తహసీల్దార్ కార్యాలయం దగ్గర సభా కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ పద్మజ ఆశా వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఉస్తేల లక్ష్మీదేవి వివో ఎస్ యూనియన్ నాయకురాలు మెటల్దా వీఆర్ఏ సంఘం నాయకులు చింతకుంట్ల ఏసు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బడుగు వెంకటేశ్వర్లు తదితరులు ప్రసంగించారు.ఈ సందర్భంగా వేరు మాట్లాడుతూ 12 గంటల పని దినం రద్దు చేయాలని నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని ప్రజా వ్యతిరేక విధానాలు ప్రైవేటీకరణ ప్రపంచ బ్యాంకు సంస్కరణ వెనక్కి తీసుకోవాలని ఈ సందర్భంగా వక్తలు డిమాండ్ చేశారు కనీస వేతనం 26,000 ఇవ్వాలని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తూ ఇతర సౌకర్యాలను కల్పించాలని పెన్షన్ రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.మెరుగైనటువంటి సెల్ ఫోన్లు పంపిణీ చేయాలని. రీఛార్జి ప్రభుత్వం ఏర్పాటు చేయాలని. రికార్డ్స్ అవసరమైనటువంటి పుస్తకాలు పంపిణీ చేయాలని .ప్రభుత్వ వ్యాపులు అదనపు చాకిరి తగ్గించాలని వేరు విజ్ఞప్తి చేశారు.స్కీం వర్కర్ల విషయంలో రాజకీయ జోక్యం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు . ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు లలితమ్మ స్వప్న భాగ్యలక్ష్మి తనుజ జ్యోతి వివో ఏ సంఘం నాయకులు కుమారి బ్యాలా వీఆర్ఏ సంఘం నాయకులు మౌలాలి, బాలకృష్ణ,నారాయణ, ప్రభాకర్ ,ఆశ సంఘం నాయకులు ఎలిజిబెత్ రాణి,కమలమ్మ ,గురవమ్మ ,చాముండేశ్వరి, బాల చెన్నమ్మ, రజిని, కేసరి, లక్ష్మీదేవి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ధారా నాగార్జున ,గురునాథం, రాములు, గోన నాగయ్య, కెవిపిఎస్ నాయకులు కత్తి ఏబు, తదితరులు పాల్గొన్నారు.




# పాడి రైతుల సంక్షేమానికి కృషి చేస్తున్న ప్రభుత్వం

## పశుపోషకులకు దాన అందజేస్తున్న ప్రభుత్వ చీఫ్ విప్ జీవి








**(షణ్ముఖ వెలుగు, వినుకొండ, జులై 9)**
పాడి రైతుల సంక్షేమానికి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు అన్నారు. పశుగ్రాస వారోత్సవాల్లో భాగంగా బుధవారం వినుకొండ మండలం చీకటికల పాలెం గ్రామంలో ఏర్పాటుచేసిన అవగాహన సదస్సును చీఫ్ విప్ జీవి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పాడి రైతుల సంక్షేమానికి ప్రభుత్వం సహకారం అందిస్తూ ఆదుకుంటుందన్నారు. పాడి రైతులకు గడ్డి విత్తనాలు, దాణా రాయితీపై అందజేస్తుందని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పాడి రైతులకు అందిస్తున్న మేలైన పశుగ్రాసంతో అధిక పాల ఉత్పత్తిని సాధించవచ్చు అని తెలిపారు. సబ్సిడీపై విత్తనాలను, దాణా కట్టలను రైతులకు పంపిణీ చేశారు. రైతులందరూ పశుగ్రాసాన్ని పెంచుకొని పాల దిగుబడి సాధించుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో జిడిసిసి చైర్మన్ మక్కన మల్లికార్జునరావు, గ్రామ సర్పంచి వెంకటరెడ్డి, లావు తిరపతి రాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ వెంకటశ్వర్ రెడ్డి, పిట్ట మండ పశువైద్యాధికారి అమీర్ భాష, అంబులెన్స్ వైద్యులు మనోజ్, సిబ్బంది పాల్గొన్నారు.

# బాలుడి అదృశ్యం పై ముమ్మర దర్యాప్తు చేస్తున్న పోలీసులు

## బిడ్డ ఆచూకీ కోసం తల్లి ఎదురుచూపు
## రంగంలోకి దిగిన డాగ్ స్క్వాడ్



**(షణ్ముఖ వెలుగు, కంభం, జులై 9)**
మండలంలోని లింగోజిపల్లిలో మంగళవారం అంగన్‌వాడీ కేంద్రానికి వెళ్లి వచ్చే క్రమంలో అదృశ్యమైన బాలుడి ఘటనపై పోలీసులు ముమ్మరంగా దర్యాప్తు చేపట్టారు. గ్రామ పరిసర ప్రాంతాలను ఇప్పటికే డ్రోన్ సహాయంతో మరియు డాగ్ స్క్వాడ్ సహాయంతో పోలీసులు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. బంధువులను గ్రామ ప్రజలను సీఐ మల్లికార్జున, ఎస్ఐ నరసింహారావు ప్రశ్నిస్తూ ఆరా తీశారు. మార్కాపురం డీఎస్పీ నాగరాజు 10 బృందాలతో బాలుడి కోసం జల్లెడ పడుతున్నారు. చిన్నారి తప్పిపోయాడా లేదా ఎవరైనా కిడ్నాప్ చేశారా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. అలాగే ఆర్ టీ సి బస్టాండ్ లలో రైల్వే స్టేషన్ లలో అన్ని చోట్లా బాలుడి ఆచూకీకోసం తెలియజేసిన పోలీసులు. అయితే తన బిడ్డ నిన్నటి నుంచి కానరాక, ఏమయ్యాడో తెలియక తల్లి సురేఖ రోధిస్తున్న తీరు చూపరులను కంటతడి పెట్టిస్తోంది. బాబు క్షేమంగా తిరిగిరావాలని అందరూ కోరుకుంటున్నారు. ఎవరైనా బాలుడిని గుర్తిస్తే 9121102184 నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని పోలీసులు తెలిపారు.







# మాదక ద్రవ్యాల వలన జరిగే అనార్ధాలపై అవగాహన









(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 9)

జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఆదేశాల మేరకు ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీస్ అధికారులు, సిబ్బంది బుధవారం పలు పాఠశాలు, కళాశాలల్లోని విద్యార్థులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్, లైంగిక వేధింపులు, మాదక ద్రవ్యాల వినియోగం వలన జరిగే అనార్ధాలు, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ నియమాల పై, డయల్ 100/112 సేవల గురించి అవగాహన కల్పించారు. ముఖ్యంగా విద్యార్థినులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ మధ్య తేడా తెలుసుకోవడం, స్వీయ రక్షణ, మహిళల పై జరుగుతున్న నేరాలు, ఈవ్ టీజింగ్, ప్రేమ పేరుతో జరిగే మోసలపట్ల మరియు చట్టాలపై, ప్రస్తుత సమాజంలో ఆడపిల్లలు, మహిళలు, యువత ఎదుర్కొంటున్న సవాళ్ల గురించి కూడా అవగాహన కల్పించారు. బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. పిల్లలు స్మార్ట్ ఫోన్లలో సోషల్ మీడియా వినియోగిస్తున్న సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరణ ఇచ్చారు. ఫేక్ ఎస్ఎంఎస్ లు, ఓటీపీ మోసాలు, బ్యాంకు నుండి అని ఫోన్లు, వాట్సప్‌ల ద్వారా వచ్చే ఫేక్ లింక్స్, ఫేక్ లోన్ యాప్స్, మీ కేవైసీ పెండింగ్ అని జరిగే మోసాలు, డిజిటల్ అరెస్ట్ అనగా పోలీస్, సిబిఐ, వివిధ ఉన్నత శాఖల అధికారులంటూ ఫోన్ చేసి డబ్బులు వసూలు చేయడం వంటి ఇతర సైబర్ మోసాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఒకవేళ సైబర్ క్రైమ్ లో బాధితులయితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930 ఫిర్యాదు చేసి తగిన వివరాలు తెలపాలి. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు, విద్య మరియు భవిష్యత్తు గురించి వివరించారు. వ్యసనాలకు బానిసలై జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. ఒకసారి డ్రగ్స్ కేసుల్లో పట్టుబడి పోలీసు రికార్డ్స్‌లో పేరు నమోదయ్యితే భవిష్యత్తులో ఉద్యోగాలు పొందలేరని, విద్యార్థులు క్రమ శిక్షణతో బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. మీకు ఎవరికైనా మాదకద్రవ్యాల సంబంధిత కార్యకలాపాల సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని లైసెన్స్ లేకుండా వాహనాలు నడపరాదని, రహదారులపై హెల్మెట్ మరియు సీటు బెల్ట్ ధరించడం, మైనర్ లు వాహనం నడపకూడదని తెలియచేసారు. క్రమశిక్షణతో బాధ్యతగా చదువుకొని మీ యొక్క తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలి.విద్యార్థి దశ నుండి మంచి క్రమశిక్షణ కలిగి, చదువుకున్నటువంటి వారికి మంచి భవిష్యత్తు ఉంటుందని ఈ అవగాహన కార్యక్రమంలో తెలిపారు. ఏదైనా అత్యవసర సమయంలో పోలీసు వారి సహాయం పొందాలంటే అటువంటి సమయంలో సమీపంలోని పోలీస్ స్టేషన్ కు లేదా డయల్ 100/112 కు కాల్ చేయడం ద్వారా సత్వర సహాయం అందుతుందని తెలిపారు.

## బూత్ లెవెల్ అధికారులకు శిక్షణ





(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, జులై 9)

భారత ఎన్నికల సంఘం ఇండియా ఇంటర్నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డెమోక్రసీ అండ్ ఎలక్షన్ మేనేజ్మెంట్ ఆదేశాల మేరకు బుధవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బూతులు ఆఫీసర్లకు ఎన్నికల జాబితా నిర్వహణ శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. బ్యాచ్ కి 44 మంది చొప్పున బూత్ లెవెల్ ఆఫీసర్లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఎలక్ట్రోల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ ఏ కుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ పుల్లారావు, బూతు లెవెల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

## పరిశ్రమ వారికి అనుకూలంగా మాట్లాడటం ఎంతవరకు న్యాయం.?



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జులై 9)

కందుకూరు ఎమ్మెల్యే బుధవారం కరేడు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను తమ ఆఫీసులకు పిలిపించుకొని మాట్లాడగా ఇండో సోలార్ పరిశ్రమకు ఎట్టి పరిస్థితుల్లో భూములు ఇవ్వమని చెప్పగా మీ యొక్క అభిప్రాయాలను అధిష్టానం దృష్టికి తీసుకెళ్తానని చెప్పి కార్యకర్తలను పంపించిన తర్వాత విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఆ సమావేశంలో కొందరు ఎస్టీలు చేలల్లో జీవిస్తున్నామని, మాకు మంచి అవకాశాలు కల్పించాలని అడిగినట్లుగా, తక్కువ రేటు ఉన్న భూములు ఇస్తామని చెప్పినట్లుగా విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే చెప్పటం దారుణమని కరేడు మాజీ ఎంపీటీసీ సభ్యుడు మిరియం శ్రీనివాసులు బుధవారం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకి 30 సంవత్సరాలలో తెలుగుదేశం పార్టీకి మెజార్టీ లేని గ్రామంలో 500 మెజార్టీ వచ్చినందుకు బహుమతిగా మా భూములను పరిశ్రమ వారికి కట్టబెట్టడానికి అనుకూలంగా మాట్లాడటం ఎంతవరకు న్యాయం అని ప్రశ్నించారు. లేని విషయాలు ఉన్నట్లుగా ప్రచారం చేయటం తగదని అన్నారు. ప్రజల మనోభావాలను గౌరవించకుండా వ్యవహరిస్తే తిరుగుబాటు తప్పదని శ్రీనివాసులు అన్నారు. ఎమ్మెల్యే మీరు గుండెల మీద చేయి వేసుకొని చెప్పండి మా భూములు సస్యశ్యామలం అయినటువంటివా మా గ్రామం అభివృద్ధి చెందలేదా, గ్రామ ప్రజలు డబ్బుకు ఆశపడి భూములు ఇస్తారని ఎలా అనుకుంటున్నారని ఎమ్మెల్యేని ప్రశ్నించారు. మీరు అధిష్టానం ఆదేశిస్తే మాట్లాడవచ్చు కానీ ప్రజల మనోభావాలను దెబ్బతీయొద్దని రైతుల ఐకమత్యాన్ని చెడగొట్టవద్దన్నారు. రాజకీయాన్ని రాజకీయం ఉన్న సందర్భంలో ఉపయోగించాలి తప్ప రైతుల పొట్ట కొట్టే సందర్భంలో రైతుల పక్షాన నిలబడి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని ఎమ్మెల్యేకి విజ్ఞప్తి చేశారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో వైద్యాధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలి

### జిల్లా ఇంచార్జి కలెక్టర్ ఆర్ గోపాల కృష్ణ

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 9)



రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో వైద్యాధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ ఆర్ గోపాల కృష్ణ వైద్యులకు సూచించారు. బుధవారం జిల్లా ఇంచార్జి కలెక్టర్ ఆర్ గోపాలక్రిష్ణ, మద్దిపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి రోగులకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని ఎన్టిఆర్ వైద్య సేవల కౌంటర్ ను, రోగుల రిజిస్ట్రేషన్ రికార్డ్స్ ను, క్యాజువాలిటి రూములను, అత్యవసర సేవా విభాగంను, మెడిసన్ స్టోరేజి విభాగాలను ల్యాబ్ తదితర విభాగాలను సందర్శించి సంబందిత రిజిస్టర్స్‌ను క్షుణ్ణంగా పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. హాజరు పట్టికను పరిశీలిస్తూ పనిచేస్తున్న డాక్టర్స్, సిబ్బంది గురించి పేరుపేరునా విధుల్లో వున్నారా లేదా అని ఆరా తీసారు. ఆసుపత్రిలో మూమెంట్ రిజిస్టర్ నిర్వహణ చేయకపోవడంపై అసంతృప్తిని వ్యక్తం చేస్తూ కచ్చితంగా మూమెంట్ రిజిస్టర్ ను నిర్వహించాలన్నారు. అలాగే డాక్టర్స్, సిబ్బంది డ్యూటీ చార్ట్ ను కచ్చితంగా ప్రదర్శించాలని ఆదేశించారు. డెలివరీ రిజిస్టర్ ను పరిశీలిస్తూ మే, జూన్ మాసాల్లో ఎన్ని డెలివరీలు జరిగాయి. వైరల్ ఫీవర్ ఏమైనా నమోదు అయినవా తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. మే మాసంలో 6 డెలివరీలు, జూన్ మాసంలో రెండు డెలివరీలు జరిగాయని, వైరల్ ఫీవర్ ఏమీ నమోదు కాలేదని వైద్యులు, జిల్లా ఇంచార్జి కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా ఆస్పత్రికి వచ్చిన రోగులతో మాట్లాడుతూ అందిస్తున్న వైద్య సేవలు, సౌకర్యాల పై జిల్లా ఇంచార్జి కలెక్టర్ ఆరా తీశారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో వైద్యాధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని, నిర్లక్ష్యం వహించరాదనీ ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, వైద్యులకు సూచించారు. కలెక్టర్ వెంట ఒంగోలు ఆర్‌డిఓ లక్ష్మి ప్రసన్న, తహసిల్దార్ ఆదిలక్ష్మి, ఎంపిడిఓ జ్యోతి, ఆసుపత్రి వైద్యులు డాక్టర్ అన్వేష్ కుమార్, సిబ్బంది, తదితరులు ఉన్నారు.





## మాదక ద్రవ్యాలు లేకుండా ప్రజలు, ప్రభుత్వాధికారులు భాగ్యస్వాములు అవుదాం

### జిల్లా ఎస్పీ ఆర్ దామోదర్ పిలుపు





(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, జులై 9)

జిల్లా నుండి గంజాయినీ తరిమికొడదామని జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఆదేశాలతో ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ ఆఫీసులు హాస్పటల్స్ దగ్గర్లోని వ్యాపార సముదాయాలను సీఐ సోమశేఖర్ ఆధ్వర్యంలో తనిఖీలు చేసిన ఎస్ఐ ప్రేమ్ కుమార్ ఏఎస్ఐ కోటేశ్వరరావు. ఎవరైనా ప్రభుత్వ స్కూల్స్ దగ్గర షాపులు వాళ్ళు గంజాయి అమ్మినట్లు తెలిసిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీఐ సోమశేఖర్, ఎస్ఐ ప్రేమ్ కుమార్ తెలిపారు. ఎవరైనా గంజాయి అమ్మినట్లు తెలిస్తే స్థానిక కొండపి సర్కిల్ కార్యాలయంలోని సీఐ సోమశేఖర్, ఎస్ఐ ప్రేమ్ కుమార్ కు తెలియజేయాలని పిలుపునిచ్చారు

## 40 మంది క్విస్ ఎన్‌సీసీ క్యాడెట్లకు బి సర్టిఫికెట్ గ్రేడ్‌ఏలో ఉత్తీర్ణత



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 9)

ఒంగోలులోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన 40 మంది ఎన్ సీసీ క్యాడెట్లు ప్రతిభ కనబరిచారు. బీ సర్టిఫికెట్ రాత పరీక్షకు హాజరైన 40 మంది ఏ - గ్రేడ్ లో ఉత్తీర్ణత సాధించి బీ - సర్టిఫికెట్లు పొందారు. 34వ ఆంధ్రా బెటాలియన్ ఒంగోలు క్యాడెట్లకు ఈ సర్టిఫికెట్లు అందించారు. ఈ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన క్యాడెట్లు సీ - సర్టిఫికెట్ కి అర్హత పొందుతారు. బీ - సర్టిఫికెట్ పొందిన క్యాడెట్లు అగ్నివీర్ ద్వారా ఆర్మీలో చేరేందుకు అవకాశం ఉంటుంది. బోనస్ పాయింట్లు వచ్చి ఆర్మీలో ఉద్యోగాలు సాధించేందుకు ఉపయోగపడుతుందని ఎన్‌సీసీ విభాగాధిపతి రమణయ్య తెలిపారు. సర్టిఫికెట్లు సాధించిన క్యాడెట్లను క్విస్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ నిడమానూరి శ్రీగాయత్రి అభినందించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వైవి హనుమంతరావు, హెచ్ వోడీలు, డీన్ లు, డైరెక్టర్లు శుభాకాంక్షలు తెలియజేశారు.

## పోలింగ్ బూత్ వివరాలు తెలుసుకున్న కనిగిరి ఆర్డీవో జి కేశవర్ధన్‌రెడ్డి





(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, జులై 9)

మండలంలో కనిగిరి రెవెన్యూ డివిజనల్ అధికారి జి కేశవర్ధన్‌రెడ్డి మండలంలోని జిల్లా ఉన్నత పాఠశాలలోని పోలింగ్ బూతు 24, కుటాగుండ్ల గ్రామం లోని మండల ప్రాథమిక పాఠశాలలలో పోలింగ్ బూతు 15ను సందర్శించి సదరు పోలింగ్ బూతుల యందు గల వసతులు ,అక్కడి బీఎల్‌వోలతో సంప్రదించి అక్కడి ఓటర్ల వివరాలు తెలుసుకున్నారు. కుటగుండ్ల పోలింగ్ బూతు యందు ఓటర్లు ఎక్కువగా ఉన్నందువలన అక్కడ మరియొక పోలింగ్ ఏర్పాటు చేయుటకు గల అవకాశాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం నందు మండల తహశీల్దార్ షేక్ నాగూర్ మీరా,రెవెన్యూ ఇన్స్పెక్టర్ కృష్ణ చైతన్య, ఎలక్షన్ ఆపరేటర్ వై సైదులు గ్రామ రెవెన్యూ అధికారి పరుశురాం పాల్గొన్నారు.

# విద్యా సంస్థల పరిసరాల్లో నిషేధిత గంజాయి, పొగాకు ఉత్పత్తుల క్రయ విక్రయాలు జరిగితే కఠిన చర్యలు

## జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్











(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 9)

ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్ కార్యక్రమంలో భాగంగా గంజాయి, నిషేధిత పొగాకు ఉత్పత్తులపై ప్రకాశం జిల్లా పోలీసులు తనిఖీలు చేపట్టారు. జిల్లాలో విద్యాసంస్థలకు సమీపంలోని పాన్ షాపులు, కిరాణా షాపుల్లో సిగరెట్స్, నిషేధిత ఖైనీ గుట్కాలు, మత్తు కలిగించే చాక్లెట్స్ వంటి వస్తువులను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ హెచ్చరించారు. మాదకద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా ప్రకాశం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని పాఠశాలలు, కళాశాలలకు 100 మీటర్ల పరిధిలో ఉన్న పాన్ షాపులు, కిరాణా షాపుల్లో పోలీసులు ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్ కార్యక్రమంలో భాగంగా ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. మాదక ద్రవ్యాలపై కఠిన చర్యలతో పాటు, విద్యార్థులు, స్థానిక ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాలు కూడా నిర్వహించారు. డ్రగ్స్ జోలికెళ్లి జీవితాలు నాశనం చేసుకోవద్దని పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు డ్రగ్స్ వాడకంతో వచ్చే దుష్పరిణామాలపై పోలీసులు, ఈగల్ టీమ్ వారు అవగాహన కల్పిస్తున్నారు. చాలా మంది తెలియకుండానే డ్రగ్స్ కు బానిసలుగా మారుతుండటం మనం చూస్తున్నామని, డ్రగ్స్ వాడకంతో ఎన్నో అనారోగ్య సమస్యలు తలెత్తి చివరికి జీవితానికే ప్రమాదం ఏర్పాటుతుంది. సమాజంలో ఉన్న గంజాయి మరియు మాదకద్రవ్యాలు నిర్మూలించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. వాటిపై ప్రత్యేక నిఘా కొనసాగుతోందని పట్టుబడినా, సంబంధమున్నా చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. విద్యా సంస్థల పరిసరాల్లో నిషేధిత పొగాకు ఉత్పత్తులు, గంజాయి వంటి మత్తు పదార్థాలను పూర్తిస్థాయిలో నిర్మూలించడమే ఈ డ్రైవ్ యొక్క ప్రధాన ఉద్దేశమని జిల్లా ఎస్పీ గారు తెలిపారు. జిల్లాలోని పాఠశాలలు, కళాశాలల పరిసర ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీలు చేపట్టామని చెప్పారు. పిల్లల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని, పొగాకు నియంత్రణ చట్టం నిబంధనల ప్రకారం, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యా సంస్థలకు 100 మీటర్ల పరిధిలో సిగరెట్లు లేదా మత్తు కలిగించే ఎటువంటి పదార్థాలు విక్రయించకూడదన్నారు. విద్యాసంస్థల సమీపంలోని షాపుల్లో ఈ రకమైన వస్తువులు విక్రయించడం వలన విద్యార్థులు చెడు వ్యసనాలకు అలవాటుపడి చివరకు వాటికి బానిసలవుతున్న పరిస్థితిని తాము గమనిస్తున్నామని తెలిపారు. ఈ తరహా తనిఖీలను భవిష్యత్తులో మరింత విస్తృతంగా కొనసాగిస్తామని జిల్లా ఎస్పీ తెలిపారు.

## ఫ్లాట్ల నిర్మాణం, కేటాయింపు విధానం

### సమీక్షలో పాల్గొన్న ఎంపీ మాగుంట





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 9)

ఢిల్లీలోని పార్లమెంట్ కమిటీ హాల్ లో గృహ, పట్టణ వ్యవహారాల కమిటీ చైర్మన్, ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి అధ్యక్షతన డిడిఏ (ఢిల్లీ డెవలప్మెంట్ అథారిటీ) ద్వారా ఫ్లాట్ల నిర్మాణం, కేటాయింపు విధానం అనే అంశం పై ఏర్పాటు చేస్న సమావేశంలో గృహనిర్మాణం మరియు పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రతినిధులు,కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## 27వ డివిజన్‌లో సుపరిపాలనలో తొలి అడుగు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 9)

ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ ఆదేశానుసారం బుధవారం 27 డివిజన్లోని 182. బూతు పరిధిలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అందిస్తున్న పథకాలు వస్తున్నాయా లేదా, ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు పప్పు శ్రీనివాసరావు, క్లస్టర్ పాలూరి వెంకటేశ్వర్‌రెడ్డి, కో కస్టర్ పీఎస్ బాబు, టిడిపి సీనియర్ నాయకులు జూటూరి కృష్ణ, అబ్బర్వర్, రత్న కుమారి, కుర్ర అయ్యప్ప, 182 బూత్ ఇంచార్జి వాకాటి వెంకటేష్, డివిజన్ సెక్రెటరీ ఇ ప్రభు, కూటమి సభ్యుడు నక్క ప్రసాద్, సభ్యులు నారాయణ, శివ, పాటిబండ్ల సిద్దయ్య, కరవాది సాయి, కోచర్ల నవీన్, పాపిశెట్టి సురేష్, తెలుగుదేశంపార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రశాంతిరెడ్డికి ప్రసన్న కుమార్ రెడ్డి క్షమాపణ చెప్పాలి

### ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు



(షణ్ముఖ వెలుగు, వినుకొండ, జులై 9)

నెల్లూరు జిల్లా మహిళ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పై వైసిపి నేత నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు బుధవారం తీవ్రంగా ఖండించారు. మహిళ పట్ల అసభ్యకరంగా నోరు పారేసుకున్న ప్రసన్న కుమార్ రెడ్డి బహిరంగంగా ప్రశాంతిరెడ్డికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మహిళల పట్ల వైసిపి తీరు సిగ్గుచేటని, సమాజంలో ఇలాంటి వ్యాఖ్యలకు స్థానం లేదని, బహిరంగంగా క్షమాపణ చెప్పకపోతే రాష్ట్ర మహిళలు తగిన విధంగా ప్రసన్న కుమార్ రెడ్డికి బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. మహిళలను అగౌరవపరుస్తూ, కించపరిచే విధంగా అనుచిత వ్యాఖ్యలు చేసిన ప్రసన్న కుమార్‌రెడ్డి పై చర్యలు తప్పవని హెచ్చరించారు.

## వీరేపల్లి, రామాయపట్నం గ్రామాల్లో పొలం పిలుస్తోంది



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జులై 9)

మండల పరిధిలోని వీరేపల్లి, రామాయపట్నం రైతు సేవా కేంద్రాల నందు బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి డి విజయ్ కుమార్ మాట్లాడుతూ వ్యవసాయ శాఖ నందు ఖరీఫ్ 2025 పంట సీజన్‌కు గాను ఈ పంట నమోదు చేయడం ప్రారంభించారని, కావున మండలంలోని రైతులందరూ తమ గ్రామంలోని రైతుసేవ కేంద్రాలను వ్యవసాయ సహాయకులను సంప్రదించి తాము ఏ పంటను సాగు చేస్తే ఆ పంటను ఈ క్రాప్ నందు నమోదు చేయించుకోవాల్సిందిగా సూచించారు. ఈ పంట నమోదు వల్ల రైతులు అన్నదాత సుఖీభవ, పంట నష్టపరిహారం, పంట కొనుగోలు, మరియు పిఎం కిసాన్ వంటి అనేక పథకాలకు అర్హత పొందుతారని తెలియజేశారు. వ్యవసాయ పంటలతో పాటు ఉద్యాన పంటలు అయినటువంటి మామిడి, సపోటా, జామ, మరియు కలప జాతి వృక్షాలు జామాయిల్, సరుగుడు వంటి పంటలకు కూడా పంట నమోదు చేసుకోవచ్చని తెలియజేశారు, పొలాలను కౌలు సాగు చేసే రైతులందరూ కౌలు రైతు హక్కు పత్రాలను తీసుకోవాలని, దీని ద్వారా సాధారణ రైతుల లాగా కౌలు రైతులకు కూడా ప్రభుత్వం వారు అందించే అన్ని పథకాలకు అర్హత పొందుతారని తెలిపారు. ఈ కవులు రైతు హక్కు పత్రాల ద్వారా అన్నదాత సుఖీభవ, సబ్సిడీపై విత్తనాలు, ఈ పంట నమోదు వంటి ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని రైతులకు తెలియజేశారు , ఈ కవులు పత్రాల వలన భూ యజమానులకు ఎటువంటి నష్టం ఉండదని ఇది కేవలం ఆ భూమిలో సాగేటువంటి పంటకు మాత్రమే కౌలుదారునకు 11 లేదా అంతకన్నా తక్కువ నెలల వ్యవధి వరకే హక్కు కలిగిస్తుందని, దీనివల్ల భూ యజమానికి వచ్చేటువంటి అన్నదాత సుఖీభవ, ఇతర సబ్సిడీలలో ఎటువంటి మార్పు ఉండదని కాబట్టి భూ యజమానులు నిరభ్యంతరంగా కౌలుదారునకు కౌలు హక్కు పత్రాలను ఇచ్చేందుకు ముందుకు రావచ్చునని తెలియజేశారు, ఈ కవులు హక్కు పత్రాల కోసం రైతులు తమ గ్రామ సచివాలయం నందు ఉన్న విలేజ్ రెవెన్యూ అధికారులను సంప్రదించాలని తెలియజేశారు ఈ ప్రక్రియలో ఏమైనా సందేహాలు ఉంటే రైతు సేవా కేంద్రాల్లోని వ్యవసాయ సిబ్బంది తమకు సహకరిస్తారని తెలిపారు. అలాగే రైతులు పచ్చరొట్టే ఎరువులు వాడాలని వాటి వలన భూమి సారం పెరుగుతుంది అని వాటిని రైతులకు సబ్సిడీ అందించగలము అని సూచించారు. అన్నదాత సుఖీభవ కు సంబంధించి రైతులు ఎలిజిబుల్ లిస్టులను రైతు సేవ కేంద్రాలలో అందుబాటులో ఉన్నాయని వివరించారు. మండల ఉద్యాన అధికారి వి.విశాల్ మాట్లాడుతూ ఆయిల్ పామ్, వెదురు పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. రైతులు తమ పొలాల్లో పండిన పంటను నిల్వ చేసుకోవడానికి ప్యాక్ హౌసులు మరియు ఫార్మ్ పాండ్స్ వంటి పథకాలకు కూడా బడ్జెట్ కేటాయింపు చేశారని ఆసక్తి గల రైతులు తమ సమీపంలోని రైతు సేవా కేంద్రంలో సంప్రదించగలరని తెలియజేశారు. రైతులు తమ పొలాల గట్ల వెంబడి ఉన్న ఖాళీ ప్రదేశంలో కూడా కొబ్బరి, వెదురు వంటి మొక్కలను వేసుకోవచ్చని తద్వారా ఆ మొక్కల ద్వారా కూడా రైతుకు ఆదాయం కలుగుతుందని తెలిపారు. అలా మొక్కలను వేసుకోవాలని ఆసక్తి ఉన్న రైతులకు మొక్కల సంఖ్యతో సంబంధం లేకుండా వారు వేసుకునేటువంటి ఎన్ని మొక్కలకైనా ప్రభుత్వం నుంచి సబ్సిడీ ఇస్తున్నారని తెలియజేశారు, అలాగే ఉద్యాన శాఖలోని వివిధ రకాల పథకాల గురించి రైతులకు క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో వీరేపల్లి, రామాయపట్నం గ్రామ వ్యవసాయ సహాయకులు శ్రీ చరిత, శ్రీ దేవి, గ్రామంలోని రైతులు, నాయకులు పాల్గొన్నారు.

## పీ 4 పథకం కింద మార్గదర్శకులను త్వరగా గుర్తించాలి

### జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ






(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 9)

పీ 4 పథకం కింద మార్గదర్శకులను త్వరగా గుర్తించాలని జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ స్పష్టం చేశారు. ఈ ప్రక్రియలోని పురోగతిపై సమీక్షించేందుకు బుధవారం ఆయన ప్రకాశం భవనము నుంచి నియోజకవర్గాల స్పెషల్ ఆఫీసర్లు, మండలాల స్పెషల్ ఆఫీసర్లు, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అధికారులు కూడా తమ శక్తి మేరకు బంగారు కుటుంబా'లకు అండగా నిలిచేలా స్వచ్ఛందంగా ముందుకు రావాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. తాను కూడా 10 కుటుంబాలను దత్తత తీసుకుంటానని చెప్పారు. వీటిలో వివిధ సామాజిక వర్గాల కుటుంబాలు ఉండేలా ఎంపిక చేసుకుంటానన్నారు. వాస్తవానికి ఆగస్టు 15వ తేదీ వరకు గడువునప్పటికీ ఈ నెలాఖరికే మార్గదర్శకుల గుర్తింపు ప్రక్రియను పూర్తి చేసేలా దృష్టి పెట్టాలని ఆయన చెప్పారు. జిల్లాలో సుమారు 75 వేల బంగారు కుటుంబాలు ఉన్నాయని తెలిపారు. ప్రజాప్రతినిధులను, ఉన్నత విద్యావంతులను, వ్యాపార, పారిశ్రామికవేత్తలను సంప్రదించి 'మార్గదర్శకులు'గా వారు ముందుకు వచ్చేలా చూడాలని ఆయన దిశా నిర్దేశం చేశారు. సమాజంలోని అట్టడుగు 20% పేద కుటుంబాలకు పైస్థాయిలో ఉన్న పది శాతం ధనవంతులు ముందుకు వచ్చి అండగా నిలిచి అన్ని విధాలుగా పేద కుటుంబాలు అభివృద్ధి పథంలో సాగేలా చూడటమే ఈ పథకం ముఖ్య ఉద్దేశమని ఆయన వివరించారు. ఇదే స్ఫూర్తితో అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. బంగారు కుటుంబాలను దత్తత తీసుకుంటే ఈ పథకం కోసం ప్రత్యేకంగా రూపొందించిన యాప్‌లో ఆ వివరాలను నమోదు చేయడం ద్వారా 'మార్గదర్శకు'లను అభినందిస్తూ ప్రత్యేక సర్టిఫికెట్ కూడా జనరేట్ అవుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డిఆర్ఓ బి చిన ఓబులేసు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## కృష్ణాపురం గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు



(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జులై 9)

సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న కృష్ణాపురం గ్రామ పార్టీ అధ్యక్షులు పోలిక వెంకట్రామిరెడ్డి కనిగిరి మండల పార్టీ అధ్యక్షుడు నంబుల వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు ముచ్చుమారి చెంచిరెడ్డి, కరనటి గురువారెడ్డి, ఉండేలా నాగిరెడ్డి, పోలక మాల్యాద్రి, పాతకుంట వెంకట్‌రెడ్డి, పాతుకుంట ఆదినారాయణలు పాల్గొన్నారు.

# పోరాటాలతోనే హక్కుల సాధన
# నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలి

**కాంటాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగ, కార్మికులను పర్మినెంట్ చేయాలి**
**ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించుకోవాలి**
**విశాఖ ఉక్కును కాపాడుకుందాం**
**సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ పిలుపు**
**దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా**
**ఒంగోలులో పాల్గొన్న రామకృష్ణ**



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 9)**

పోరాటాల ద్వారానే హక్కులను సాధించుకోవచ్చని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ పేర్కొన్నారు. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె కేంద్ర కార్మిక సంఘాలు, వామపక్ష పార్టీలు, సంయుక్త కిసాన్ మోర్చా, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ప్రకాశం జిల్లాలో బుధవారం విజయవంతంగా నిర్వహించారు. ఒంగోలులో జరిగిన కార్యక్రమాలకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ పోరాటాల ద్వారానే మాత్రమే కార్మికులు తమ హక్కులను సాధించుకుంటారని పేర్కొన్నారు. దశాబ్దాల పాటు కార్మిక సంఘాలు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను, హక్కులను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చి కార్మికులను కార్పొరేట్ శక్తుల ఎదుట కట్టు బానిసలుగా మార్చేందుకు ప్రయత్నిస్తుందన్నారు. ఈ కోడ్ ల కారణంగా కార్మికులు కనీసం యూనియన్లను కూడా ఏర్పాటు చేసుకునే హక్కును కోల్పోతారన్నారు. 8 గంటల పని విధానాన్ని కోల్పోయి మరింతగా శ్రమ దోపిడీకి గురవుతారన్నారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంటాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులను, కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలన్నారు. స్కీం వర్కర్లను ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కుని, 32 మంది బలిదానంతో, వామపక్షాల ప్రజాప్రతినిధుల రాజీనామాలతో, రాష్ట్ర యువత నిరసనలతో ఏర్పడ్డ విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేట్ పరం చేయకుండా, ప్రభుత్వ రంగంలోనే నడపాలని డిమాండ్ చేశారు. విశాఖ ఉక్కు సొంత ఉక్కు గనులను కల్పించాలని డిమాండ్ చేశారు. ఈపాటికే తొలగించిన ఉద్యోగులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. దేశంలోని రైతాంగానికి కేంద్రంలోని మోడీ ప్రభుత్వం లిఖితపూర్వకంగా ఇచ్చిన హామీలను వెంటనే అమలు పరచాలని డిమాండ్ చేశారు. పంటలకు డాక్టర్ స్వామినాథన్ సిఫారసుల మేరకు గిట్టుబాటు ధర కల్పించి, చట్టబద్ధత చేయాలన్నారు. దేశవ్యాప్తంగా రుణ విమోచన చట్టాన్ని అమలు చేయాలన్నారు. లేనిపక్షంలో కార్మిక వర్గం, రైతాంగం, ప్రజా మద్దతును కూడగట్టుకొని ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి ఏఐటీయూసీ, సిఐటియు ఒంగోలు నగర కార్యదర్శిలు శ్రీరామ్ శ్రీనివాసులు, మహేష్ లు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె ఉమామహేశ్వరరావు, సిపిఐ, సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం ఎల్ నారాయణ, ఎస్ కే మాబు, ఏఐటీయూసీ, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు, చీకటి శ్రీనివాసరావు, సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు, రైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకులు చిట్టి పాటి వెంకటేశ్వర్లు, జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నాలో సమ్మెకు మద్దతుగా సిపిఐ ఎం ఎల్ జిల్లా నాయకులు లలిత కుమారి ,సిపిఐ ఎంఎల్ రెడ్ స్టార్ పార్టీ పి సాగర్ ,లేబర్ పార్టీ రాష్ట్ర నాయకులు దాసరి సుందరం , పెన్షనర్ యూనియన్ నాయకులు సిహెచ్ రాంబాబు, శేషయ్య బివి రావు రైతు సంఘం నాయకులు పెంట్యాల హనుమంతరావు, జె జయంత్ బాబు, ఆర్టీసీ నాయకులు హరిబాబు, సుబ్బారావు, రవి, బిఎస్ఎన్ఎల్ నాయకులు రామారావు, పోస్టల్ నాయకులు ఎం శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.








# తల్లికి వందనం బిడ్డల చదువుకు ఎంతోగానో దోహదం

**ఎమ్మెల్యే దామచర్ల ముందు సంతోషం వ్యక్తం చేసిన విద్యార్థుల తల్లులు**



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 9)**

సుపరిపాలనలో తొలి అడుగులో భాగంగా ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు నగరంలోని 30, 32 డివిజన్లలో పర్యటించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా అని అడగ్గా ప్రజల నుండి మంచి స్పందన లభించింది. తల్లికి వందనం తమ బిడ్డల చదువుకు ఎంతగానో దోహదపడుతుందని తల్లులు సంతోషంగా ఎంఎల్ఏకు తెలిపారు. ప్రతినెలా 1వ తేదీ చంద్రబాబు ప్రభుత్వం పెంచిన ఎన్ టి ఆర్ సామాజిక భద్రత పింఛన్లు తీసుకుంటున్నామని వృద్ధులు తెలిపారు. దామచర్ల జనార్ధన్ రావు ఇంటింటికి తిరిగే సమయంలో ఇంకా మీకు ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడగ్గా, మీ హయాంలో ప్రధానమైన నీటి సమస్య తీరిపోయిందని నత్తల వెంకాయమ్మ అనే మహిళ తెలిపింది. గతంలో తమ ఏరియాలో ఉండే ప్రధాన పైపు లైన్ తరచుగా లీక్ అవుతుండటం వల్ల నీటి సమస్య ఉండేదని, మీరు వచ్చిన తర్వాత కొత్త పైపు లైన్ వేసి నీటి సమస్యను పరిష్కరించారంటూ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. శీలంశెట్టి సాయిశ్రియ అనే దివ్యాంగ విద్యార్థినికి 2014 - 19 మధ్య కాలంలో ఒంగోలు వచ్చిన చంద్రబాబు నాయుడు ఆ విద్యార్థిని పరిస్థితిని చూసి వెంటనే పింఛను మంజూరు చేశారు. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఆ దివ్యాంగ విద్యార్థిని పింఛను తొలగించింది. ఇదే విషయాన్ని ఆ విద్యార్థిని తల్లి ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావుకు చెప్పడంతో, స్పందించిన ఆయన వెంటనే పింఛను వచ్చేలా చూడాలని సంబంధిత అధికారిని ఆదేశించారు. కొంతమంది సైడ్ కాలువల సమస్యలు ఎంఎల్ఏ దృష్టికి తీసుకురాగా వెంటనే సమస్య పరిష్కరించాలని మున్సిపల్ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. శిథిలస్థితిలో ఉన్న పోలేరమ్మ గుడిని పునర్నిర్మించాలని స్థానికులు కోరగా, పరిశీలిస్తానని దామచర్ల తెలిపారు. ఎంఎల్ఏ వెంట టీడీపీ ఒంగోలు నగర అధ్యక్షుడు బండారు మదన్, ప్రధాన కార్యదర్శి బొడ్డపాటి వెంకట్, నాయకులు దాయినేని ధర్మ, శిరు పురం వెంకట్రావు, డివిజన్ అధ్యక్షులు నత్తల కనకారావు, ఆరిగ శంకర్, డివిజన్ ఇంచార్జీలు, బూత్ కన్వీనర్లు ఉన్నారు.







# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో అన్ని రంగాల కార్మికులు
# సీఐటీయూ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

**(షణ్ముఖ వెలుగు, కంభం, జులై 9)**

కంభం పట్టణంలో దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మెలో భాగంగా కంభం పట్టణంలో వై జంక్షన్నుండి బస్టాండ్ మీదగా కందులాపురం సెంటర్ వరకు ర్యాలీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా కార్మిక నాయకులు మాట్లాడుతూ కార్మికులకు 8గంటల పని విధానాన్ని అమలు చేయాలని, కార్మిక హక్కులను హరించివేసే 4లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని, కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, కార్మికులకు కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని, స్కీమ్ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, అసంఘటిత రంగ కార్మికులనుశాశ్వత సమగ్ర చట్టం తేవాలని, బిల్డింగ్ హమాలీ రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డును పునరుద్దరించాలని, గ్రామ ఉపాధి హామీ పథకం పని దినాలను 200 రోజులకు పెంచాలని, విద్యుత్ సంస్థల ప్రయివేటీకరణ ఆపాలని, రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులకు 12వ పిఆర్‌సి కమిటీ నిర్వహించాలని, వ్యవసాయ పంటలకు స్వామినాథన్ సిఫార్సులమేరకుమద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు బళ్లారప్పు, రోశయ్య, షేక్ నాసర్ వలి, మహబూబ్ బాషా, ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు జై నాభి, రియాజున్, కుమారి, వివో ఏ నాయకురాలు కాశీ రతమ్మ, శ్రీలక్ష్మి, మధ్యాహ్న భోజన కార్మిక సంఘం నాయకులు కేటుర, సరళ ,లక్ష్మి , సీత ఆటో రంగం శ్రీను, మస్తాన్ వలి, ముటారంగం వెంకటేశ్వర్లు, శ్రీను, గురప్ప, తోపుడుబండ్ల యూనియన్ షేక్ యాసిన్, రంగయ్య, తదితరులు పాల్గొన్నారు.




# కౌలు రైతు కౌలు ధృవీకరణ పత్రాలు తీసుకోవాలి



**(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, జులై 9)**

మండలంలోని మాలేపాడు, చౌటపాలెం గ్రామంలో బుధవారం వ్యవసాయ అధికారి వి.రాము అధ్యక్షతన పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. రామ మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో వేసిన ప్రతి పంటకు నమోదు కార్యక్రమం సంబంధిత వ్యవసాయ సహాయకుల ద్వారా చేసుకోవాలని సూచించారు. వీఆర్వో ద్వారా కౌలు ధ్రువీకరణ పత్రాన్ని పొందవచ్చు అని రాబోయే రోజుల్లో వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు విత్తనాలు ఎరువులు దాన్యం అమ్ముకోవడానికి ,పకృతి వ్యాపారిత్య వల్ల వచ్చే పంట పండకపోతే ఇన్సూరెన్స్ బ్యాంకు నుండి పంట రుణాలు అన్నదాత సుఖీభవ వంటి పథకాలు పొందవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చౌటపాలెం పశువైద్యాధికారి పి కోటేశ్వరరావు, గ్రామ వ్యవసాయ సహాయకులు డి దయాకర్, టి సుప్రజ ప్రియాంక, ఉన్నం శ్రీనివాసులు, గ్రామంలోని రైతులు పాల్గొన్నారు.

# మొహర్రం వేడుకకు రూ.20 వేలు

**విరాళం అందజేసిన మాజీ మంత్రి శిద్దా రాఘవరావు**



**(షణ్ముఖ వెలుగు, దర్శి ఇన్‌ఛార్జి, జులై 9)**

దర్శిలో మొహరం పండుగ సందర్భంగా అన్నదానంకు మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, మాజీ టిటిడి బోర్డు మెంబర్ శిద్దా సుధీర్ కుమార్ ల ఆదేశాల మేరకు ముస్లిం సోదరలకు రూ. 20 వేలు అందజేశారు. ఆ నగదును దర్శి నియోజకవర్గ శిద్దా ప్రతినిధి మండాది సుబ్బారావు బుధవారం ముస్లిం పెద్దలకు అందజేసారు. ఈ సందర్భంగా ముస్లిం పెద్దలు మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, శిద్ధా సుధీర్‌కుమార్‌లకు ఆ అల్లా దయ ఎల్లప్పుడూ ఉంటుందని ఆశీర్వదించారు.

# కరేడు రైతుల పోరాటానికి మద్దతుగా సిపిఎం కార్యకర్తలు కృషి చేయాలి

**సిపిఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి ఎస్ ఆర్ పిలుపు**



**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జులై 9)**

కరేడులో ఇండోసోల్ ప్రాజెక్టు యజమానులు చేస్తున్న బలవంతపు భూసేకరణకు వ్యతిరేకంగా జరిగే ఉద్యమంలో సిపిఎం శ్రేణులు అందరూ ప్రత్యక్షంగా రైతులకు, వ్యవసాయ కూలీలకు, మత్స్యకారులకు, కరేడు ప్రజలకు అండగా ఉండే ధైర్యం చెప్పి ఉద్యమాన్ని ముందుకు నడిపించాలని సిపిఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ వి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. బుధవారం కందుకూరు యుటిఎఫ్ ఆఫీసులో జరిగిన సిపిఎం కందుకూరు నియోజకవర్గ విస్తృత సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇండోసోల్ యజమానులు, రాష్ట్ర ప్రభుత్వం వైఖరిని కరేడు గ్రామ ప్రజలలో వాడవాడ తిరిగి ఆ గ్రామంలోని అన్ని వర్గాల ప్రజలను చైతన్యవంతం చేసి వారి ఉద్యమాన్ని బలపరచాలని, ఫలితం వచ్చేంతవరకు, ఇండోసోల్ వారు కరేడును వదిలి వెళ్లేంతవరకు అండగా నిలవాలని కోరారు. సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం. రమేష్ మాట్లాడుతూ ఉద్యమంలో జరుగుతున్న మార్పులను నిశిత పరిశీలన చేయాలని, ఉద్యమ ఉధృతకు కృషి చేయాలని కోరారు. సిఐటియు జిల్లా కార్యదర్శి కే అజయ్ కుమార్ మాట్లాడుతూ సిపిఎం సిఐటియు శ్రేణులు ఇప్పటివరకు చేసిన కృషితో సంతృప్తి పడకుండా, నిరంతరం వారి వెంట పెట్టుకొని వారి కష్టసుఖాల్లో భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ సమావేశంలో రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే ప్రభాకర్ రెడ్డి, సిపిఎం కందుకూరు డివిజన్ ఉద్యమ నిర్మాత,జిల్లా సీనియర్ నాయకులు కామ్రేడ్ ముప్ప రాజు కోటయ్య మాట్లాడారు. ఈ సమావేశంలో గుడ్లూరు ఉలవపాడు కందుకూరు ప్రాంతీయ కమిటీ కార్యదర్శులు జీ.వి, జీవీబీ కుమార్, ఎస్. ఏ. గౌస్ భాష పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో ఐదు మండలాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న సిపిఎం నాయకులు మాదాల రమణయ్య, దువ్వూరి జాన్, పొందూరి కొండమ్మ,పొన్నం రామ లక్ష్మమ్మ, కత్తి సుజాత, ఎం లలితమ్మ, దాసరి రామమూర్తి, ఎస్. కే మున్వర్ సుల్తానా, టి వెంకట్రావు, ఎస్ కే మల్లిక, ఎం పద్మ, షేక్ అస్మా అనురాధ, పొట్లూరి రవి, ఎస్. డి గౌస్ బాషా, కొమరగిరి వెంకటేశ్వర్లు, కొట్టే వెంకయ్య, గుత్తి మల్లికార్జున, డి యం రాయుడు, ఎస్ విజయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## బడి ఈడు పిల్లలందరూ బడిలో ఉండాలి
### మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్







(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జులై 9)
బడి ఈడు పిల్లలందరినీ బడిలో చేర్పించడం చాలా ముఖ్యమని కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. జిల్లా కలెక్టర్ తమిమ్ అన్సారీయా ఆదేశాల మేరకు బంగారు బాల్యం కార్యక్రమలో భాగంగా బుధవారం బంగారు బాల్యం కమిటీ, సమగ్ర శిక్ష, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కనిగిరి మున్సిపాలిటీ పరిధిలో ని ముక్కు కాశిరెడ్డి నగర్ నందు బడి ఈడు పిల్లాలందరు బడిలో ఉండాలని "బడి పిలుస్తోంది" అవగాహన ర్యాలీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ బంగారు బాల్యం కార్యక్రమం బాలల భవిష్యత్తుకు పునాది వేస్తుందని చదువుకోవడం పిల్లల హక్కు అని చదువుకోవడం పిల్లల భవిష్యత్తుకు చాలా ముఖ్యంమని అన్నారు. పాఠశాల విద్య పిల్లలకు జ్ఞానం, నైపుణ్యాలు మరియు విలువలను నేర్పిస్తుందని అన్నారు. వారిని మంచి పౌరులుగా, సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా మారుస్తుందని తెలిపారు. పాఠశాలలు పిల్లల శారీరక, మానసిక, సామాజిక అభివృద్ధికి తోడ్పడతాయని పాఠశాలల్లో పిల్లలు ఇతర పిల్లలతో కలిసి నేర్చుకోవడం, ఆటలు ఆడటం, సామాజిక సంబంధాలను ఏర్పరచుకోవడం వంటివి చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమం లో ఇంచార్జి ప్రధానోపాధ్యాయురాలు జయశ్రీ, వార్డు ఎడ్యుకేషనల్ సెక్రటరీ మనోహర్, బంగారు బాల్యం కమిటీ సభ్యులు గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు, పాఠశాల ఉపాధ్యాయులు ఓ శ్రీనివాస్, ఖాసీం సాహెబ్, ప్రసన్న లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## ఉర్దూ పాఠశాలను సందర్శించిన మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్



(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జులై 9)
ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. కనిగిరి పట్టణంలోని దేవాంగ నగర్‌లో ఉన్న ప్రభుత్వ ఉర్దూ ప్రాథమిక పాఠశాలను బుధవారం ఆయన సందర్శించి పాఠశాల పరిసరాలను పరిశీలించారు. గురువారం నిర్వహించనున్న తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఆత్మీయ సమావేశం కార్యక్రమానికి చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించారు. కార్యక్రమం విజయవంతం చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ పాఠశాలలో నిరుపయోగంగా ఉన్న బోర్ వెల్ ను పరిశీలించి బోర్ మరమ్మతు పనులను పూర్తి చేయాలని అధికారులకు తెలియపరచారు. అలాగే కొత్త నీటి కుళాయి ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. బంగారు బాల్యం కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ,ప్రభుత్వ పాఠశాలల్లో కల్పించే సదుపాయాలపై పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించి విద్యార్థులు అధిక శాతం పెరిగేలా ప్రత్యేక కృషి చేయాలని ఉపాధ్యాయులకు దిశా నిర్దేశం చేశారు. చైర్మన్‌తో పాటు బంగారు బాల్యం కమిటి సభ్యులు గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ మంద్రు రమేష్ బాబు, పురపాలక సంఘం సిబ్బంది రత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మేదరమెట్లలో మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశం 2.0



(షణ్ముఖ వెలుగు, బాపట్ల, జులై 9)
మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ మీటింగ్ 2.0 జిల్లా స్థాయి కార్యక్రమం కొరిశపాడు మండలం మేదరమెట్ల గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతుందని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఈ కార్యక్రమం పాఠశాలలోనే జరుగుతుందన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ హాజరవుతారని తెలిపారు. తల్లిదండ్రులు సకాలంలో హాజరై జయప్రదం చేయాలని ఆయన కోరారు.

# ప్రజా సంక్షేమం, అభివృద్ధి టీడీపీకి రెండు కళ్లు
## సుపరిపాలనలో తొలి ఏడాది కార్యక్రమంలో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి











(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జులై 9)
ప్రజా సంక్షేమం, అభివృద్ధి టీడీపీకి రెండు కళ్లు అని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మార్కాపురం పట్టణంలోని 4వ వార్డ్‌లో ఎమ్మెల్యే సోదరులు కందుల రామిరెడ్డి, కందుల వేణుగోపాల్‌రెడ్డి, పార్టీ శ్రేణులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్ళి కరప్రాతలను పంచి బూత్ ఇన్‌ఛార్జిలతో మై టిడిపి యాప్‌లో ఆ కుటుంబాల వివరాలు నమోదు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాలా తీయించిందని అయినా కూడా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తొలి ఏడాదిలోనే తమ హామీలకు కట్టుబడి కుటుంబంలో ఎంతమంది విద్యార్థులు ఉంటే అంత మంది విద్యార్థులకు తల్లికి వందనం పథకాన్ని అమలు చేశారని, ప్రతి విద్యార్థి తల్లుల ఎకౌంట్లో ఒక్కో విద్యార్థికి రూ.13 వేలు జమ చేశారని అన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్లతో వృద్ధులు, వితంతువులకు నెలకు రూ.4,000లు, దివ్యాంగులకు రూ.6,000లు, కిడ్నీ, కాలేయం, తలసేమియా వ్యాధిగ్రస్తులకు నెలకు రూ.10 వేలు, పూర్తి వైకల్యం ఉన్నవారికి రూ.15 వేలుగా మొత్తంగా రాష్ట్రంలో 65 లక్షల మంది లబ్ధిదారులకు పెన్షన్లు ఇస్తున్నారని అన్నారు. తమ ఎలక్షన్ల హామీ అయినటు వంటి అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్ లు ఇస్తున్నారని అన్నారు. యువతకు 16,347 పోస్టులతో డీఎస్సీ నియామకాలు త్వరలోనే చేపట్టబోతున్నారని, పోలీస్ శాఖలు నియామకాలు జరిపారని, పారిశ్రామిక రంగంలో 8.5 లక్షల మంది ఉద్యోగాల కల్పనకు ఒప్పందాలు జరిగాయని అన్నారు. ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సదుపాయం కల్పించబోతున్నారని అన్నారు. రైతు సంక్షేమం కొరకు కేంద్రంతోపాటు రాష్ట్ర నిధులు జోడించి అన్నదాత సుఖీభవ పథకం త్వరలోనే ప్రారంభం అవుతుందని అన్నారు. అన్నా క్యాంటీన్లను పునరుద్ధరించి కేవలం ఐదు రూపాయలకే న్యాయమైన భోజనం అందిస్తున్నారని అన్నారు. ఒక్క సంవత్సరంలోనే రాష్ట్రానికి పలు బహుళ జాతి కంపెనీలను తీసుకువచ్చి వేల సంఖ్యలో ఉద్యోగ కల్పన చేశారని అన్నారు. గత వైసిపి పాలకులు పూర్తికాని వెలుగొండ ప్రాజెక్టును జాతికి అంకితం చేశారని, ఇంకా రూ.4,000 కోట్లు ఖర్చు చేస్తేనే ఆ ప్రాజెక్టు పూర్తి అవుతుందని త్వరలోనే ఆ ప్రాజెక్టును పూర్తి చేస్తామని అన్నారు. త్వరలోనే ప్రత్యేక మార్కాపురం జిల్లా సాకారం చేస్తామని అన్నారు. టిడిపి శ్రేణులు వైసీపీ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పి కొట్టాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా బూత్ ఇన్చార్జిలు, యూనిట్ ఇంచార్జిలు, క్లస్టర్ ఇంచార్జీలు పాల్గొన్నారు.

# సిఐటియు ఆధ్వర్యంలో ర్యాలీ, మానవహారం

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జులై 9)
కార్మికులు సంఘం పెట్టుకునే హక్కు, సమ్మె చేసే హక్కు, యజమానులతో బేరసారమాడే హక్కు లాంటివి 29 కార్మిక చట్టాలను కార్మిక నాలుగు లేబర్ కోడ్లగా మార్చి కార్మికుల హక్కులు హరించే విధానాన్ని రద్దు చేయాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనాలను అమలు చేయాలని, అంగన్వాడి, ఆశా వర్కర్లను వర్కర్లుగా గుర్తించాలని, కార్మికులకు కనీస భద్రత సౌకర్యాలు కల్పించాలని కోరుతూ ఈరోజు కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపు భాగంగా దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె కార్యక్రమం సిఐటియు ఆధ్వర్యంలో ఉలవపాడు మండల కేంద్రంలో విజయవంతం అయింది. ఈ సమ్మె కార్యక్రమంలో అంగన్వాడి, ఆశా, ఆటో, మధ్యాహ్న భోజన కార్మికులు, వ్యవసాయ కార్మికులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సిఐటియు మండల నాయకురాలు సిహెచ్ ఇందిరా వతి అధ్యక్షత వహించింది. సిఐటియు జిల్లా నాయకులు జీవీబీ కుమార్ ఈ కార్యక్రమంలో పాల్గొని పాల్గొని సమ్మె ఉదేశాన్ని వివరించారు. నూతన ఆర్థిక విధానాలు ప్రారంభించిన తర్వాత జరుగుతుందని. ఈ సమ్మెలో కోటానుకోట్ల మంది ఉద్యోగులు కార్మికులు పాల్గొని, మోడీ నీ వేతనాలు మార్చుకోమనీ హెచ్చరిక చేస్తున్నారని ఆయన అన్నారు. కార్మికులకుఎనిమిది నుండి 12 గంటలకు పది గంటలు పెంచడం హేయమని చర్య అన్నారు. అంగన్వాడీలకు ప్రభుత్వ వెబ్సైట్లో ప్రభుత్వ ఉద్యోగులు అని ఉండటం వలన ప్రభుత్వ విచ్చే అన్ని సంక్షేమ పథకాలు వీరికి రావని పేర్కొన్నారు. ప్రభుత్వానికి హెచ్చరిక చేయడం కోసమే ఈ సమ్మె చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పి టి పి స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్(సీఐటీయూ) అధ్యక్ష, కార్యదర్శులు సవరం శ్రీనివాసులు, గంజి శ్రీనివాసులు, కోశాధికారి చిలకా శ్రీనివాసులు, ఆఫీస్ లబేరర్లు పాల్గొన్నారు, అంగన్వాడి రంగం నుండి సిహెచ్ పద్మజ, ప్రసన్న, ఎం పద్మావతి, ఎస్ గీత, ఆశా రంగం నుండి ఎం జయ, డి కోటేశ్వరి, ఆటోరంగం నుండి ఎస్. డి జహీర్, మధ్యాహ్న భోజనం నుండి యశోద, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కత్తి సుజాత, దువ్వూరి జాన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిటీపి ఫ్యాక్టరీ మూతబడింది.అంగన్వాడీ సెంటర్లు తెరుచుకోలేదు.







# బీఎల్‌వోలకు శిక్షణ






(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 9)
రాష్ట్రవ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గంలో భారత ఎన్నికల సంఘం, ఇండియా ఇంటర్నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డెమోక్రసీ అండ్ ఎలక్షన్ మేనేజ్మెంట్ ఆదేశాల మేరకు బూత్ లెవెల్ ఆఫీసర్లకు ఎన్నికల జాబితా నిర్వహణ (ఎలక్టోరల్ మేనేజ్మెంట్) శిక్షణ కార్యక్రమాలు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రకాశం జిల్లాలో 108 ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గంలో బుధవారం 2వ బ్యాచ్‌కి 50 మంది బూత్ లెవెల్ ఆఫీసర్లకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా డిఆర్వో, ఆర్డీవో, ఒంగోలు తహశీల్దార్, ఒంగోలు అర్బన్, ఏఈఆర్వోలు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# మధ్యవర్తిత్వంతో కక్షిదారుల మధ్య సమస్యలు పరిష్కారం
## జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్ ఏ భారతి






(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 9)
న్యాయవ్యవస్థలో మధ్యవర్తిత్వం అనేది భవిష్యత్తు రోజుల్లో కక్షి దారుల మధ్య సమస్యల పరిష్కారానికి మరింత మెరుగ్గా పనిచేస్తుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్ ఏ భారతి అన్నారు. బుధవారం ఒంగోలు పట్టణంలోని జిల్లా న్యాయస్థానంలో కాన్ఫరెన్స్ హాల్ నందు నిర్వహించిన మీడియేషన్ ఫర్ నేషన్ అనే కార్యక్రమం కింద నిర్వహించిన మీడియేషన్ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ మీడియేషన్ అనేది సమస్యల పరిష్కారానికి ప్రత్యామ్నాయ వేదిక అని అన్నారు. ఈ కార్యక్రమం ఈనెల 10వ తేదీ నుండి 17వ తేదీ వరకు వివిధ రకాలైనటువంటి ప్రచారాల ద్వారా మరింత ప్రజలలోకి తీసుకెళ్తామని అన్నారు. శిక్షణ ముగించిన న్యాయవాదులు మరియు స్వచ్ఛంద సేవ ప్రతినిధులు వారికి అప్పగించిన మీడియేషన్ వ్యాజ్యాలను సమర్థవంతంగా పరిష్కరించడానికి ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులకు మరియు ఇతరులకు శిక్షణ ఇచ్చిన న్యాయవాది అయిన అరుణచలంను అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా న్యాయమూర్తులు టి రాజ్యలక్ష్మి పి లలిత, పూర్ణిమ, జి. దీన టి రాజా వెంకటాద్రి, సీనియర్ న్యాయమూర్తులు ఎస్ హేమలత, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి షేక్ ఇబ్రహీం షరీఫ్, జూనియర్ సివిల్ న్యాయమూర్తులు పాల్గొన్నారు. బార్ అసోసియేషన్ బొడ్డు భాస్కరరావు, జిల్లా వ్యాప్తంగా ఎన్నిక చేయబడిన మీడియేషన్ న్యాయవాదులు పాల్గొన్నారు.



On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# కూటమి పాలనలో గడపగడపకు సుపరిపాలన

## ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు





**(షణ్ముఖ వెలుగు, వినుకొండ, జులై 9)**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో గడపగడపకు సుపరిపాలన అందుతూ ప్రజలు సురక్షితంగా ఉన్నారని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి ప్రచారం కార్యక్రమం వినుకొండ మండలంలోని చీకటి గల పాలెం గ్రామంలో నిర్వహించగా ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ముఖ్యఅతిథిగా హాజరై పర్యటించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లికి వందనం, పెన్షన్ల పెంపు, ఉచిత గ్యాస్ తదితర సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం నిలబెట్టుకుంటుందని తెలిపారు. గత వైసిపి పాలనలో గంజాయి, గుట్కా, డ్రగ్స్ ఆంధ్రగా మార్చి యువతను నాశనం చేశారని అన్నారు. ప్రశ్నించిన వారిపై తప్పుడు కేసులు పెట్టించడం, ఎదిరించిన వారిని హత్యలు చేయటం ఇలా దుర్మార్గపు పాలన సాగించారని అందుకు 151 యొక్క స్థానాల నుంచి 11 సీట్లకు పరిమితం చేసి దుర్మార్గపు పాలనకు చరమగీతం పాడి రాష్ట్రంలో సుపరిపాలనకు నాంది పలికారన్నారు. నాడు భయంతో రాష్ట్రాన్ని వీడి పరిశ్రమలు పారిపోయి యువత ఉద్యోగ ఉపాధి కోల్పోవడం జరిగిందన్నారు. కూటమి పాలనలో సీఎం నారా చంద్రబాబు నాయుడు, లోకేష్ బాబు, పవన్ కళ్యాణ్ నాయకత్వంలో 9 లక్షల30 వేల కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు కంపెనీలు ముందుకు వచ్చాయని, తద్వారా రాష్ట్రంలో 8 లక్షల మంది యువతకు ఉద్యోగ ఉపాధి రాబోతుందన్నారు. కార్యక్రమంలో జెడిసిసి చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, టిడిపి నాయకులు, కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పాఠశాలల పై ఆకస్మిక తనిఖీలు

**నిర్వహించిన స్టేట్ కమిషన్ బత్తుల పద్మావతి**

**పిల్లలల్లో ఆత్మస్థైరం పెంపొందించే విధంగా**

**పాఠ్యాంశాలు బోధించాలని ఉపాధ్యాయులకు సూచన**




**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, జులై 9)**

రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ పద్మావతి బుధవారం బాపట్లలో ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థినిలను విద్యా ప్రమాణాలను అడిగి తెలుసుకున్నారు. కష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలని, ప్రభుత్వం అన్నిరకాల సౌకర్యాలను కల్పిస్తోందని విద్యార్థులకు తెలియజేశారు. మీకు ఏమైనా లోతుపాటులు ఉంటే మాకు తెలియజేయాలనీ అన్నారు. పిల్లల్లో ఆత్మస్థైరం పెంపొందించే విధంగా పాఠ్యాంశాలు భోదించాలని ఉపాధ్యాయులకు సూచించారు. మొదటగా బాపట్లలోని మున్సిపల్ హై స్కూల్‌ని తనిఖీ చేశారు. కర్లపాలెం, గవిని వారి పాలెం జడ్పీ హైస్కూల్స్ తనిఖీ చేయడం జరిగిందని ఆమె అన్నారు. ప్రతి పాఠశాలలోని తరగతి గదులు, వంటగదిని పరిశీలించారు. చివరిగా బాపట్లలోని గురుకుల పాఠశాలను తనిఖీ చేసి విద్యార్థినీలతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాస్థాయి బాలిక హక్కుల అధికారి యం.చారులత, గురుకుల పాఠశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ ఎస్ విజయలక్ష్మి, సిహెచ్ పద్మజ రామ, పిఈటీ శాంతా కుమారి, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## కేజీబీవీకి ఫ్యాన్లు అందజేత

**(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జులై 9)**

పామూరు కేజీబీవీ స్కూల్‌కి పామూరు సర్కిల్ ఇన్స్‌పెక్టర్ ఎం బీమా నాయక్ నాలుగు ఫ్యాన్లు బుధవారం అందజేశారు. విద్యార్థిని, విద్యార్థులు ఫాన్లు లేకు నానా అవస్థలు పడుతున్నారు. విషయం తెలుసుకున్న సిఐ భీమా నాయక్ తన స్వంత నిధులతో నాలుగు ఫాన్లను పాఠశాల ఉపాధ్యాయులకు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు సిఐ భీమా నాయక్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



# చినారికట్లలో సుపరిపాలనలో

## తొలి ఏడాది కార్యక్రమం



**(షణ్ముఖ వెలుగు, కొనకనమిట్ల, జులై 9)**

గత వైసిపి ప్రభుత్వం రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాలా తీయించిందని అయినా కూడా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తొలి ఏడాదిలోని కూటమి ప్రభుత్వ హామీలకు కట్టుబడి కుటుంబంలో ఎంతమంది విద్యార్థులు ఉంటే అంతమంది విద్యార్థులకు తల్లికి వందనం పథకాన్ని అమలు చేశారని మండల పార్టీ అధ్యక్షులు మూరబోయిన బాబురావు యాదవ్ అన్నారు. బుధవారం మండలంలోని చినారికట్ల గ్రామంలో సుపరిపాలనలో తొలి ఏడాది కార్యక్రమాన్ని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సూచనల మేరకు చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తల్లులు ఎకౌంట్లో ఒక్కో విద్యార్థికి పదవులు వేల రూపాయలు జమ చేశారని తెలిపారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్లతో వృద్ధులు, వితంతువులకు నెలకు రూ.4,000 , దివ్యాంగులకు రూ.6,000లు, కిడ్నీ, కాలేయం, తలసేమియా వ్యాధిగ్రస్తులకు నెలకు రూ.10 వేలు, పూర్తి వైకల్యం ఉన్నవారికి రూ.15 వేలుగా రాష్ట్రంలో 65 లక్షల మంది లబ్ధిదారులకు పెన్షన్లు ఇస్తున్నారని అన్నారు. తమ ఎలక్షన్ల హామీ అయినటువంటి అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్‌లు ఇస్తున్నారని అన్నారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కూడా అందిస్తారని తెలిపారు. అనంతరం ఇంటింటికి తిరిగి ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాల కరపత్రికలను పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో గొట్లగట్టు సర్పంచ్ పెరికె సుఖదేవ్ (బూన్), న్యాయవాది ఉడుముల లక్ష్మిరెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు వరికూటి రామిరెడ్డి, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## పంచాయతీ పురోగతి సూచికపై శిక్షణా తరగతులు

**(షణ్ముఖ వెలుగు, నూజండ్ల, జులై 9)**

వివిధ రంగాల్లో అభివృద్ధి సాధించి ఉత్తమ గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి పావులూరు ఉమాదేవి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం డిప్యూటీ ఎంపీడీవో షేక్ రబ్బాని ఆధ్వర్యంలో పంచాయతీ పురోగతి సూచిక పై మండల అదికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్స్,డిజిటల్ అసిస్టెంట్స్, ఏఎన్ఎంలకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ముఖ్యఅతిథిగా పాల్గొని ఆమె మాట్లాడుతూ 2023–2024 సంవత్సరానికి సంబంధించి ఆయా శాఖల వారు అన్ని గ్రామ పంచాయతీల్లో సాధించిన పురోగతిపై ఈ గ్రామ స్వరాజ్ పోర్టల్ లో వివరాలు నమోదు చేయాలని సూచించారు. అన్ని రంగాల్లో పురోగతి సాధించాలంటే క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సామాజిక, ఆర్థిక స్థితిగతులపై వాస్తవ సమాచారాన్ని అందించాలని తెలిపారు. వివిధ రంగాల్లో అభివృద్ధి సాధించి ఉత్తమ గ్రామ పంచాయతీలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్స్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.




# రైతులందరూ పంటల భీమా చేసుకోవాలి - ఏవో వెంకటేష్



**(షణ్ముఖ వెలుగు, మర్రిపూడి, జులై 9)**

మండలంలోని పన్నూరు, వల్లాయిపాలెం గ్రామాలలో బుధవారం మండల వ్యవసాయ అధికారి వెంకటేష్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వెంకటేష్ మాట్లాడుతూ ఖరీఫ్ 2025 సీజన్లో పంట సాగు చేసే రైతులందరూ ప్రధానమంత్రి ఫసల్ భీమా పథకంలో స్వచ్ఛందంగా నమోదు కావాలని తెలిపారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా పథకంలో నమోదు కావడానికి రైతుకు ఒక ఎకరానికి వరికి 860 రూపాయలు, కందికి 430 రూపాయలు, మిరపకి 4500 రూపాయలు, సజ్జకి 156 రూపాయలు, మినుముకి 205 రూపాయలు, నువ్వులకి 180 రూపాయలుగా ప్రీమియంగా నిర్ణయించడం జరిగిందని తెలిపారు. కావున రైతులందరూ గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించి పంట ధ్రువీకరణ పత్రానికి నమోదు చేసుకుని, సచివాలయంలోని డిజిటల్ అసిస్టెంట్ వద్ద గాని, మీసేవ వద్ద గాని ప్రీమియం చెల్లించుకోవాలని రైతులకు సూచించారు. రైతు యొక్క ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం వివరాలు మరియు ఈ పంట నమోదు వివరాలు సరిపోలినప్పుడే ప్రధానమంత్రి ఫసల్ బీమా పథకం అమలుకి అర్హత ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు శ్రీను, కోటేశ్వరరావు, గ్రామ వ్యవసాయ సహాయకులు రవిచంద్ర రెడ్డి, గ్రామ రైతులు పాల్గొన్నారు.



## కంది విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**మండల వ్యవసాయ అధికారి దేవిరెడ్డి శ్రీనివాసులు**




**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 9)**

మండలంలోని ఏలూరు, టి సల్లూరు రైతు సేవా కేంద్రంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి దేవిరెడ్డి శ్రీనివాసులు మాట్లాడుతూ ఆహారం, పోషకాహార భద్రత పథకంలో భాగంగా 100 శాతం రాయితీతో ప్రభుత్వం వారు సరఫరా చేస్తున్న కంది విత్తనాలను గ్రామ రైతుల అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన రైతులని కోరారు. అలాగే ప్రస్తుతం సాగులో ఉన్న సజ్జ పంటను పరిశీలించి కలుపు నివారణ చేపట్టవలసిన చర్యలు గురించి రైతులకు వివరించారు. అలాగే అన్నదాత సుఖీభవ –పీఎం కిసాన్ పథకానికి సంబంధించి వెబ్ ల్యాండ్ నందు మీ ఖాతాకీ ఆధార్ అనుసంధానం జరగని రైతులు మాత్రము మీ దగ్గర లోని సచివాలయంలో గానీ లేదా మీ సేవా కేంద్రం నందు సంప్రదించి తప్పనిసరిగా అనుసందించు కోవాలని ఆయన రైతులని కోరడం జరిగింది. అదేవిధంగా అన్ని రైతు సేవా కేంద్రాల్లో అన్నదాత సుఖీభవ పి ఎం కిసాన్ అర్హుల జాబితా అందు బాటలో ఉంచడం అయినది ఆ జాబితా లో మీ యొక్క పేరు ఉందో లేదో కూడా చూడవచ్చునని తెలిపారు. ఇంకా వివరాలు తెలుసు కొనుటకు గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించి సలహాలు పొందగలరని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి దేవిరెడ్డి శ్రీనివాసులు,గ్రామ వ్యవసాయ సహాయకులు ఎన్. కోటిరెడ్డి, ఆ గ్రామ రైతులు పాల్గొన్నారు.

## పెద్దకొత్తపల్లి గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు



**(షణ్ముఖ వెలుగు, మద్దిపాడు, జులై 9)**

సంతనూతలపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే బి యన్ విజయ్ కుమార్ ఆదేశాల మేరకు మద్దిపాడు మండలం పెద్దకొత్తపల్లి గ్రామపంచాయతీలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వంలో అందిస్తున్న పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకుని పాంప్లేట్లను అందజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మద్దిపాడు మండలంలోని పార్టీ అధ్యక్షుడు ఉప్పుగుండురి నాగేశ్వరావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మందపల్లి శ్రీనివాసరావు, కొత్తపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు పోలవరం ప్రసాద్, క్లస్టర్ ఇంచార్జ్ నల్లూరి శ్రీనివాస్‌రావు, మాజీ తెలుగు యువత అధ్యక్షులు పోతినేని శ్రీనివాసరావు, గట్టినేని అయ్యన్న, రాయపాటి శ్రీనివాసరావు, మండవ వెంకటేశ్వర్లు, దుగ్గినేని నరసింహారావు, కొర్రపాటిమాధవ, గడ్డం రవి, నవ్వులూరి శివకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాలకు స్టీల్ వాటర్ ఫిల్టర్ అందజేత



**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 9)**

ఉంగరాల సుమతి చారిటబుల్ ట్రస్ట్ వారిచే పొదిలి వాటర్ ప్లాంట్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో మండలంలోని కంబాలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు బుధవారం స్టీల్ వాటర్ ఫిల్టర్, విద్యార్థిని, విద్యార్థులకు విద్యా కానుకలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉంగరాల సమితి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు ఉంగరాల శివకుమార్, సతీమణి పావని, పొదిలి వాటర్ ప్లాంట్ అసోసియేషన్ అధ్యక్షులు సత్యనారాయణరెడ్డి, ఉపాధ్యక్షులు రవీంద్ర, సభ్యులు రావూరి సుబ్బరాయుడు, దిండు కొండల రావు, యాసిన్, విజయభాస్కర్‌రెడ్డి, సలీం, పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు పాలనలో ప్రజలంతా సంతోషం

### రాజకీయాలకు అతీతంగా సంక్షేమ ఫలాలు

### ఆర్థిక ఇబ్బందులు ఉన్నా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం

### కూటమి పాలన పై ప్రజల్లో సంతృప్తి

### ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జులై 9)**

రాజకీయాలకతీతంగా అర్హులందరికీ సంక్షేమ ఫలాలు ఇస్తున్నామని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. కందుకూరు పట్టణంలోని టెక్కలి పాలెం వెంకటనారాయణ బజార్ ప్రాంతాల్లో బుధవారం రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సుపరిపాలలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి మీకు ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా, మీకు ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలో రాష్ట్రానికి ఏం చేశారు , భవిష్యత్తులో ఏమేమి చేస్తారో కూడా ప్రజలకు వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను కూడా ప్రజలకు వివరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఏడాది కాలంలో ప్రభుత్వం ఎన్నో మంచి పనులు చేసిందన్నారు గత వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రం బ్రాండ్ ఇమేజ్ దెబ్బతిందన్నారు. సంక్షేమంలో సైతం దేశంలో ఏ రాష్ట్రం ఇవ్వని విధంగా పెన్షన్ ఇస్తున్నామని సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా తల్లికి వందనం పథకం కింద విద్యార్థులకు ఇప్పటికే నగదు జమ చేశామన్నారు దీపం టు పథకం కింద ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామన్నారు.. నిరుద్యోగుల కొరకు 16,347 ఉపాధ్యాయ పోస్టులను డిఎస్సీ ద్వారా భర్తీ చేస్తున్నామని, ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తున్నామని ఈ నెలలోనే





అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులకు పెట్టుబడికి నగదు జమ చేస్తామన్నారు.. గతంలో వైసీపీ పార్టీ అధికారంలోకి వచ్చాక రాష్ట్రవ్యాప్తంగా మూసేసిన అన్నా క్యాంటీన్ పున ప్రారంభించి ఐదు రూపాయలకే పేదవాడి ఆకలి తీరుస్తున్నామని తెలిపారు. ప్రజా సమస్యలపై గతంలో వైసిపి ఎమ్మెల్యేలు ప్రజల్లోకి వెళ్లిన పాపాన పోలేదన్నారు, కానీ ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి ఎమ్మెల్యేలు ప్రతి ఇల్లు తిరుగుతున్నారని తెలిపారు. ప్రజలు 11 సీట్లకే పరిమితం చేసినా ప్రజలతో ఎలా మలుచుకోవాలో ఇప్పటికీ జగన్ కు తెలియదని జగన్ ఐదేళ్లలో చేసింది దాచుకోవడం దోచుకోవడం తప్ప ప్రజలకు సరైన సంక్షేమ పథకాలు అందించలేదని విమర్శించారు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇచ్చిన హామీలను ఒక్కోటిగా నెరవేరుస్తుందని తెలిపారు. ముందుగా కార్యక్రమానికి విచ్చేసిన కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు గారికి వార్డు నాయకులు ఘన స్వాగతం పలికి గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పట్టణ మాజీ టిడిపి అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు, ఉప్పుటూరి శ్రీనివాసరావు, పార్టీ నాయకులు చదలవాడ కొండయ్య, ముచ్చు శ్రీనివాసరావు, చిలకపాటి మధుబాబు, షేక్ రఫీ, రవిచంద్ర, కల్లూరి శైలజ, మహర్షి శీను, వార్డు అధ్యక్షుడు నజీర్ భాష వార్డు నాయకులు షేక్ నజీర్, మూస, జియావుద్దీన్, షేక్ బాజీ, షేక్ కరిముల్లా, షేక్ మున్నా ,మురారిశెట్టి వెంకటసుబ్బారావు, తాత లక్ష్మీనారాయణ, కోట వెంకట నరసింహం, మురారిశెట్టి సుధీర్, ఇస్కాల మధు, దేసు రామ్మూర్తి, పాదర్తి నారాయణ, ఇమ్మడిశెట్టి సుబ్బరాయుడు, బీజేపురి శ్రీను, షేక్ రూబీ, అహ్మద్ బాషా, గౌస్ బాషా, షేక్ ఫిరోజ్, షేక్ ఖాదర్ భాష, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

---

## ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు ఖండించిన ఎమ్మెల్యే ఇంటూరి



**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జులై 9)**

కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిపై వైసీపీ మాజీ ఎమ్మెల్యే ప్రసన్న కుమార్ రెడ్డి చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, తీవ్రంగా ఖండించారు. మహిళలపై చులకన వ్యాఖ్యలు చేయడం వైసీపీ నేతలకు అలవాటైపోయిందని మండిపడ్డారు. కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డికి మద్దతుగా "రాష్ట్రంలో మహిళలే వైసీపీకి తగిన బుద్ధి చెబుతారు" అంటూ వైసీపి నాయకులను హెచ్చరించారు. రాష్ట్రంలో మహిళలల పట్ల అసభ్యంగా మాట్లాడటం వైసిపి పార్టీకి, ఆ పార్టీలోని నాయకులకు పరిపాటిగా మారిందని, ఖండించాల్సిన వాళ్ళ ఆది నాయకుడే ఇటువంటి వారిని ప్రోత్సహించడం సిగ్గుచేటన్నారు. బుధవారం సాయంత్రం కందుకూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మాజీ ముఖ్యమంత్రిగా పరామర్శ పేరుతో ప్రజల్లో తిరుగుతున్న జగన్, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్నారని ఆరోపించారు. "వైసీపీ పార్టీలో ఉన్నప్పుడు మంచివారిగా కనిపించే నాయకులు, వైసిపి పార్టీ విధానాల నచ్చక పార్టీ మారితే వారిపై వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం వైసీపీ నేతలకు పరిపాటిగా మారిందని విమర్శించారు. టిడిపి సంవత్సరం పాలనపై వైసీపీ నేతలు నిర్వహిస్తున్న కార్యక్రమంపై స్పందిస్తూ, "ప్రజలు గత పాలనను మర్చిపోలేరని వైసీపీ విధ్వంస పాలన వల్ల రాష్ట్రం ఆర్థికంగా దెబ్బతింది" అని తెలిపారు. డోర్ టూ డోర్ అంటూ గ్రామలలోకి వైసిపి వాళ్ళు వెలితే నిలదీసేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారని చెప్పారు. ప్రజలు కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ నాయకత్వంలో సంతోషంగా జీవిస్తున్నారని, తొలి సంవత్సరమే అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామన్నారు. ముఖ్యంగా అన్నా క్యాంటీన్ల పునఃప్రారంభం, పేదలకు రూ.5కే భోజనం, నిరుద్యోగులకు మెగా డీఎస్సీ, పెన్షన్ విధానం దేశంలోనే ఆదర్శంగా, ఉందని , తల్లికి వందనం తో ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికి లబ్ధి చేకూరిందన్నారు. దీపం పథకం అమలు, ఆగష్టు 15 నుండి ఉచిత బస్సు పథకం ప్రారంభమవుతుందన్నారు. ఇంకా అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువలోకి వచ్చాయని తెలిపారు. ఈ సమావేశంలో కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీ నరసింహం, ఉలవపాడు మండల పార్టీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

---

## పారదర్శకంగా ఓటర్ జాబితా రూపొందించాలి

### నియోజకవర్గ ఎన్నికల స్పెషల్ అధికారి ఎం వి సత్యనారాయణ



**(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, జులై 9)**

పారదర్శకంగా ఓటర్ జాబితా రూపొందించాలని నియోజకవర్గ ఎన్నికల స్పెషల్ అధికారి ఎం వి సత్యనారాయణ బూత్ లెవెల్ అధికారులకు సూచించారు. సమగ్ర ఓటర్ల జాబితా రూపకల్పనపై పుల్లలచెరువు మండలంలోని బీఎల్వోలకు బుధవారం శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘ ఆదేశాల మేరకు శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. పలు విషయాలపై అవగాహన కల్పించారు. సందేహాలను నివృత్తి చేశారు. తహసీల్దార్ వెంకటేశ్వరరావు, వీఆర్వోలు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

---

## మీగడ చిన్న ఓబులరెడ్డికి నివాళు లర్పించిన ఎమ్మెల్యే కందుల, మాజీ ఎమ్మెల్యే ఉడుముల







**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 9)**

మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మీగడ ఓబుల్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు మీగడ ఈశ్వర్‌రెడ్డిల తండ్రి మీగడ చిన్న ఓబుల్‌రెడ్డి బుధవారం రాత్రి అకాలమరణం చెందారు. ఆయన మరణవార్త తెలుసుకున్న వెంటనే మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాదిరెడ్డిపాలెంలోని వారి నివాసానికి చేరుకుని ఆయన పార్థివ దేహానికి నివాళులర్పించారు. బుదవారం ఉదయం అంత్యక్రియల కార్యక్రమానికి కంభం మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసరెడ్డి, టిడిపి నియోజకవర్గ క్లస్టర్ ఇన్‌ఛార్జి కందుల రామిరెడ్డి, యువ నాయకుడు కందుల రోహిత్‌రెడ్డి, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి కామసాని రామిరెడ్డి, పొదిలి మండల మాజీ జడ్పిటిసి కాటూరి వెంకట నారాయణబాబు, పొదిలి ఏఎంసి ప్రతిపాదిత ఛైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమాంసా, జిల్లా ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్, మండల ప్రధాన కార్యదర్శి కాటూరి శ్రీను, శివాలయం కమిటీ మాజీ ఛైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు, యాసీన్, మర్రిపూడి ఎంపిపి వాకా వెంకటరెడ్డి, వాకా సుబ్బారెడ్డి, పలువురు వైసీపీ, టీడీపీ నాయకులు హాజరై ఆయనకు ఘనంగా నివాళులర్పించారు.

---

## పారిశుద్ధ్య పనులను తనిఖీ చేసిన డిప్యూటీ ఎంపీడీవో నాగూర్ వలి






**(షణ్ముఖ వెలుగు, మర్రిపూడి, జులై 9)**

వర్షాకాలం రానున్న తరుణంలో గ్రామాలలో పారిశుద్ధ్య పనులు ఏ విధంగా జరుగుతున్నాయో స్వయంగా తెలుసుకునేందుకు మండలంలోని గార్లపేట, కూచిపూడి గ్రామాలలో డిప్యూటీ ఎంపీడీవో నాగూర్ హెూలీ పారిశుద్ధ్య సిబ్బందికి తడి చెత్త పొడి చెత్త విడివిడిగా సేకరించాలని తగు సూచనలు ఇచ్చారు. గ్రామాలలో ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రగాలతో పాటు పరిసరాల శుభ్రతను పాటించి అందరూ ఆరోగ్యంగా ఉండాలని ప్రభుత్వ లక్ష్యానికి సహకరించాలని, అలాగే తడి చెత్త, పొడి చెత్త వేరు చేయడం వల్ల కలిగే ప్రయోజనాలను మహిళలకు వివరించారు. నిత్యం మన ఇంటిని ఎంత శుభ్రంగా ఉంచు కుంటున్నట్లుగా పరిసరాలను కూడా ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకున్నట్లయితే సీజన వ్యాధులు మన పట్ల దరి చేరవని అందరూ ఆరోగ్యంగా ఉండవచ్చని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు పారిశుద్ధ కార్మికులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో పాల్గొన్న కార్మికులు

**(షణ్ముఖ వెలుగు మర్రిపూడి,జులై 9)**







స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం నుండి మర్రిపూడి సెంటర్ వరకు బుధవారం ర్యాలీ నిరసన కార్యక్రమం జరిగింది. సీఐటీయూ నాయకులు రమేష్ మాట్లాడుతూ కార్మికులకు 8గంటల పని విధానాన్ని అమలు చేయాలని, కార్మిక హక్కులను హరించి వేసే 4లేబర్ కోడ్ లను రద్దు చేయాలన్నారు. ప్రభుత్వరంగ సంస్థల ప్రయివేటీకరణ ఆపాలని, కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, స్కీమ్ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, అసంఘటిత రంగ కార్మికులనుశాశ్వత సమగ్ర చట్టం తేవాలని, బిల్డింగ్ హమాలీ రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డును పునరుద్దరించాలని, గ్రామ ఉపాధి హామీ పథకం పని దినాలను 200 రోజులకు పెంచాలని,విద్యుత్ సంస్థల ప్రయివేటీకరణ ఆపాలని, వ్యవసాయ పంటలకు స్వామినాథన్ సిఫార్సుల మేరకు మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు, మధ్యన భోజన కార్మికులు, వ్యవసాయ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఒంగోలు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా రాచగర్ల వెంకట్రావు

### ఉత్తర్వులు జారీ చేసిన ఇంచార్జి మంత్రి

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 9)**



ఒంగోలు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి టీడీపీ సీనియర్ నాయ కుడు శివపురం వెంకట్రావును వరిం చింది. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రాధాన్యతా క్రమంలో నామినేటెడ్ పదవులను భర్తీ చేస్తూ వస్తోంది. కీలకమైన ఒంగోలు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఎవరిని నియమిస్తారన్న ఉత్కంఠ నెలకొంది. ఈ పదవి కోసం టీడీపీలో ఒకే సామాజిక వర్గానికి చెందిన ఇద్దరు గట్టిగా పోటీపడ్డారు. ఎట్టకేలకు రాచగర్ల వెంకట్రావును ఒంగోలు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమిస్తూ జిల్లా ఇంచార్జి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. చైర్మన్ తోపాటు ఒక వైస్ చైర్మన్, 13 మంది డైరెక్టర్లను నియమించారు. వైస్ ఛైర్మన్ గా చిట్టెం వెంకట దుర్గాప్రసాద్, డైరెక్టర్లుగా ఉలిచి నందగోపాల్ రెడ్డి, సింగోతు కృష్ణకుమారి, ఎస్కే అమృల్లా, సుదనగుంట శ్రీనివాసరావు, గంగవరపు సందీప్, రాపూరి నాగమణి, పప్పు శ్రీను, యాదాల కోటేశ్వరమ్మ, ఆకుతోట వెంకటేశ్వర్లు, నుసుము ఆదిలక్ష్మి, నత్తల అనిత, బొద్దులూరి శోభారాణి, ముత్యాల సుజాతలను నియమించారు. ఒంగోలు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమితులైన రాచగర్ల వెంకట్రావు మల్లవరప్పాడు సర్పంచ్ గా మూడుసార్లు వ్యవహరించారు. ఒంగోలు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా తొలిసారి రాచగర్ల వెంకట్రావు త్వరలో బాధ్యతలు స్వీకరించనున్నారు. తనకు చైర్మన్ పదవి వచ్చేందుకు సహకరించిన ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావుకు, తనకు పదవి ఇచ్చిన ఇంచార్జి మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి వెంకట్రావు కృతజ్ఞతలు తెలిపారు.